# 26 న ఈడిగపాలెంలో మంచులింగం ఏర్పాటు

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )



రాజంపేట పట్టణం ఈడిగ పాలెం లో వెలిసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈనెల 26వ తేదీ బుధవారం మంచు లింగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ధర్మకర్త మలిశెట్టి అనసూయమ్మ తెలిపారు. ప్రతి ఏడు మహాశివరాత్రి సందర్భంగా ఆలయంలో మంచులింగం ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నట్లు తెలిపారు. అలాగే మహాదేవుని గ్రానైట్, స్పటిక, గాజుతో తయారుచేసిన వివిధ లింగాలకు భక్తుల స్వహస్తాలతో పాలాభిషేకంకు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. భక్తులు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు మహాదేవుని లింగాలకు వారి స్వహస్తాలతో పాలాభిషేకం చేసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, బాలసుబ్రమణ్యేశ్వర స్వామి మూలవిరాట్ లకు, మహాదేవుని వివిధ లింగాలతో పాటు మంచు లింగానికి ధ్యాన ఆవాహనాది ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా భక్తులకు ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. కనుక భక్తులు మహాదేవుని పూజలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని మలిశెట్టి అనసూయమ్మ విజ్ఞప్తి చేశారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 23 ఫిబ్రవరి 2025


## శేష వాహనంపై ఊరేగిన శివపార్వతులు.

కలకడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :



శేష వాహనంపై విరేగుతున్న శివపార్వతలు

మండలంలోని దేవళంపేటలో వెలసిన శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శివపార్వతులు శేష వాహనంపై ఊరేగారు. ఈనెల 20వ తేదీ నుండి వచ్చేనెల మూడవ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి వైశ్యాస్తులు తమకు పవిత్రమైన శేష వాహనంపై శివపార్వతులను రంగురంగుల పూలతో, విద్యుత్తు దీపాలతో అలంకరించి దేవళంపేట, ఎర్రయ్యగారిపల్లి, కలకడ పురవీధులలో ఊరేగించినట్లు ఆలయ ధర్మకర్త రవీంద్ర శర్మ తెలిపారు ఈ ఊరేగింపులో బళ్లారి డ్రమ్స్, డిజెలు, చిన్నారుల డ్యాన్సులు మధ్య అంగరంగ వైభవంగా ఊరేగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు విజయసారథి శర్మ, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌లపై విచారణకు ఆదేశం

**'వార్త' కథనానికి స్పందించిన జిల్లా కలెక్టర్**

**అక్రమ రిజిస్ట్రేషన్‌లపై నివేదిక కోరిన జిల్లా రిజిస్ట్రార్**

**కలెక్టర్‌కు నివేదిక పంపిన తహసీల్దార్ పీర్‌మున్నీ**

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

వార్త ప్రభావం

రాజంపేట మండలంలోని వత్తలూరు రోడ్డులో ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారంపై విచారణకు ఆదేశాలు జారీ అయ్యాయి. 'వార్త' దినపత్రికలో శనివారం 'ప్రభుత్వ భూముల్లో దొంగలు పద్దారు' శీర్శికణ వార్తా కథనం వెలువడిన విశయం తెలిసిందే. దీనిపై అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి విచారణకు ఆదేశించారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అన్నమయ్య జిల్లా రిజిస్ట్రార్ శ్రీనివాసులు ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యవహారానికి సంబంధించి నివేదిక పంపాలని రాజంపేట సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులును ఆదేశించారు. అటు కలెక్టర్ ఆదేశాలతో రాజంపేట తహసీల్దార్ పీర్‌మున్నీ మిట్టమీద పల్లె పంచాయతీలోని ఓ పట్టా భూమి నెంబర్ వేసి ప్రభుత్వ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు తెలుస్తోంది. సుమారు 30డాక్యుమెంట్లు అక్రమంగ రిజిస్ట్రేషన్ చేసినట్లు తహసీల్దార్ కలెక్టర్‌కు నివేదిక పంపారు. అదేవిధంగా రాజంపేట సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాసులు కూడ అక్రమ రిజిస్ట్రషన్లకు సంబంధించిన నివేదికలను జిల్లా రిజిస్ట్రార్‌కు పంపారు. రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రభుత్వ భూములను పట్టా భూములగా చూపించి అక్రమ రిజిస్ట్రేషన్‌కు గ్రామ పంచాయతీ అధికారులు, తహసీల్దార్లు సర్టిఫికెట్లు ఇచ్చిన వైణంపై నివేదికలో ప్రస్తావించినట్లు తెలుస్తోంది. కొన్ని డాక్యుమెంట్లకు అసలు రెవెన్యూ అధికారుల సర్టిఫికెట్లు లేకుండానే రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం. మరికొన్ని డాక్యుమెంట్లకు ప్రభుత్వ భూమికి మిట్టమీద పల్లె పంచాయతీలోని మిట్టమీద పల్లె గ్రామ పొలం పట్టా నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేసేందుకు అక్కడ పనిచేసిన పంచాయతీ కార్యదర్శులు అక్రమార్కుల దగ్గర ముడుపులు తీసుకొని సర్టిఫికెట్లు జారీ



ప్రభుత్వ భూముల్లో 'దొంగలు' పడ్డారు

పట్టా మోసం..అక్రమంగా రిజిస్ట్రేషన్

రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు అక్రమాలకు సహకారం

'వార్త' చేతిలో పట్టా ఆధారాలు

రూ.10కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూమి దోపిడీ

చేసినట్లు తెలుస్తోంది. మరోవైపు 4డాక్యుమెంట్లకు సంబంధించి పట్టా భూమినే అక్రమార్కుల వద్ద ముడుపులు స్వీకరించి ఓ తహసీల్దార్ అనుభవ సర్టిఫికెట్ కూడ ఇచ్చినట్లు సమాచారం. ప్రభుత్వ భూముల అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారం అటు రెవెన్యూ అధికారులకు ఇటు సబ్ రిజిస్ట్రార్లకు, గ్రామ పంచాయతీ సెక్రటరీల మెడకు చుట్టుకునే అవకాశాలు ఉన్నట్లు అధికారిక వర్గాల ద్వారా తెలిసింది. పలువురిపై వేటు పడే అవకాశం కూడ ఉన్నట్లు తెలుస్తోంది. అక్రమాలు స్పష్టంగా బయట పడటంతో అవినీతి అధికారులు వనికిపోతున్నారు. అంతేకాకుండా ఇంకా ఆక్రమణలు తొలగించాల్సి ఉందని రెవెన్యూ అధికారులకు సోమవారం జరిగే గ్రీవెన్‌సెల్‌లో కూచివారి పల్లె గ్రామ పంచాయతీకి చెందిన తెలుగుదేశం నేతలు రెవెన్యూ అధికారులను కలుస్తారని సమాచారం. దీనిపై మరిన్ని ఆక్రమణలు కూల్చివేసే అవకాశాలు కన్పిస్తున్నాయి..

### సకాలంలో ఒంటిమిట్ట శ్రీరామ స్వామి

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు

**టిటిడి జేఈవో వీరబ్రహ్మం ఆదేశం**



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని టిటిడి జేఈవో వి. వీరబ్రహ్మం ఆదేశించారు. ఒంటిమిట్టలో జరుగుతున్న ఏర్పాట్లపై తిరుపతిలోని టిటిడి పరిపాలనా భవనంలోని సమావేశ మందిరంలో శనివారం ఆయన సమీక్ష నిర్వహించారు. శ్రీ కోదండరామ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఏప్రిల్ 06 నుండి 15వ తేదీ వరకు జరుగనున్న నేపథ్యంలో రాజీలేకుండా ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఏప్రిల్ 11వ తేదీన జరుగనున్న శ్రీ సీతారాముల కల్యాణానికి ముందస్తుగా అనుమతులు తీసుకుని ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. శ్రీసీతారాముల కల్యాణానికి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నప్రసాదాలు, తాగునీరు, మజ్జిగ ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులను ఆకట్టుకునేలా విద్యుత్, పుష్పాలంకరణలు చేపట్టాలన్నారు. త్వరలో కడప జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని టిటిడి ఈవో జె.శ్యామల రావు నిర్వహించనున్నట్లు తెలిపారు. కల్యాణ వేదిక వద్ద టిటిడి విజిలెన్స్ అధికారులు, జిల్లా పోలీసులు సమన్వయం చేసుకుని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భద్రతా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్లు, పార్కింగ్, ట్రాఫిక్ తదితర చర్యలు చేపట్టాలని కోరారు. బ్రహ్మోత్సవాల వాహన సేవల ముందు, కల్యాణ వేదిక వద్ద, ఆలయ సమీపంలో భజన బృందాలచే ఆకట్టుకునేలా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వేసవి నేపథ్యంలో భక్తులు నడిచే మార్గాలలో ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇంజనీరింగ్, అన్నప్రసాదాలు, అగ్నిమాపక శాఖ, వైద్య, ఆరోగ్యం, భద్రతా, ఎలక్ట్రికల్, ఫ్లవర్, హిందూ ధర్మ ప్రచార పరిషత్, రవాణా, ఐటీ, శ్రీవారి ఆలయం, తదితర శాఖల అధికారులతో జరుగుతున్న ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. కేవలం 45 రోజుల గడువే ఉన్న నేపథ్యంలో ముందస్తుగా చెక్ లిస్ట్ పెట్టుకుని, అందుకు అనుగుణంగా మార్చి నెల చివరి నాటికి ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో చీఫ్ ఇంజనీర్ సత్యనారాయణ, ఎస్.ఈ ( ఎలక్ట్రికల్ ) వేంకటేశ్వర్లు, ఒంటిమిట్ట ప్రత్యేక అధికారి ప్రశాంతి, డిప్యూటీవో గోవింద రాజన్, అన్నప్రసాద ప్రత్యేక అధికారి జి ఎల్ ఎన్ శాస్త్రి, హిందూ ధర్మ ప్రచార పరిషత్ కార్యదర్శి శ్రీరామ్ రఘునాథ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ రాత పరీక్షలు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలి

రాయచోటి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



జిల్లాలో ఇంటర్మీడియట్ పబ్లిక్ రాత పరీక్షలను నిర్దిష్ట ప్రణాళిక మేరకు పకడ్బందీగా నిర్వహించి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్ నందలి తన ఛాంబర్‌లో జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై ఆర్ఐఓ కృష్ణయ్య ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1 నుంచి 20వ తేదీ వరకు 49 పరీక్ష కేంద్రాలలో నిర్వహించే ఇంటర్ పరీక్షలకు విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు ముందస్తుగానే పూర్తి చేయాలని ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఉంటాయన్నారు. విద్యార్థులందరూ అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకునేలా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో మొదటి సంవత్సరం 14855 మంది, రెండవ సంవత్సరం 13747 మంది, మొత్తంగా 28602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నారని చెప్పారు. వీరితోపాటు 2156 మంది ఒకేషనల్ విద్యార్థులు కూడా పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించి 49 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు పేర్కొన్నారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలని, కాపీయింగ్ పూర్తిగా అరికట్టాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్‌నెట్, జెరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎట్టి పరిస్థితులలో విద్యార్థులు సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్, డిజిటల్ పరికరాలు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్‌లు ఉండేలా అధికారులు చూసుకోవాలన్నారు. పరీక్షలు నిర్వహించే సమయంలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులతో వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని, అలాగే మండలానికి ఒక అంబులెన్స్ సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య శాఖను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు వెళ్లెందుకు అన్ని రూట్లలో సకాలంలో బస్సులు ఏర్పాటు చేయాలని ఆర్టీసీ వారిని, కస్టడీలో ఉన్న ప్రశ్నాపత్రాలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను, పరీక్ష అనంతరం జవాబు పత్రాలను తీసుకెళ్లేందుకు అవసరమైన ఏర్పాటు చేయాలని పోస్టల్ శాఖకు సూచించారు. అనంతరం వివిధ అంశాలలో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎం. వెంకటాద్రి, డిఆర్ఓ మధుసూదన్ రావు, డీఈవో సుబ్రమణ్యం, కమిటీ సభ్యులు ఎం.ప్రకాష్, ఎన్.అమరేంద్ర కుమార, ఓ.నాగ సురేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రశేఖర్ రెడ్డి, వైద్య, ఆర్టీసీ, తపాలా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా వీరభద్రుడి బ్రహ్మోత్సవాలు

రాయచోటి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలోని మాండవ్యనది తీరాన వెలసి దక్షిణ కాశిగా పేరొందిన రాచవీటి శ్రీ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాలు రేపటి నుంచి 11 రోజులు పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరగనున్నాయి. 23వ తేదీ ఆదివారం మొదటిరోజు యాగశాల ప్రవేశం, శ్రీ మహాగణపతి పూజ, దీక్ష కంకణ ధ్వజారోహణ, దీక్ష హోమం తో మొదలై మార్చి 5వ తేదీ బుధవారం రోజున ఉయ్యాల సేవ (డోలోత్సవం)తో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.

**ముఖ్యంగా ప్రధాన ఘట్టాలు..**

23న యాగశాల ప్రవేశం, శ్రీ మహాగణపతి పూజ దీక్ష, దీక్ష కంకణ దారణ, ధ్వజారోహణ, 24న తేదీ ఉదయం 9 గంటలకు స్వామి అమ్మవార్ల కల్యాణోత్సవం, సాయంత్రం 6 గంటలకు సుమంగళి పూజ, 28న చండీ హోమం, పుష్పోత్సవం, మార్చి 1న రాత్రి నందివాహనోత్సవం, 2న తెల్లవారుజామున 4:30 గంటలకు అగ్నిగుండ ప్రవేశం, మధ్యాహ్నం 11:45 గంటలకు మహా నైవేద్యం, సాయంత్రం 4 గంటలకు స్వామివారి రథోత్సవం, 4న అశ్వ వాహనోత్సవం (పారువేట), 5న ఉయ్యాల సేవ (డోలోత్సవం) తో బ్రహ్మోత్సవాలు అట్టహాసంగా ముగుస్తాయి. 11 రోజులు పాటు భక్తుల కాలక్షేప కోసం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ఈవో రమణారెడ్డి తెలిపారు. ప్రతి ఏటా 11 రోజుల పాటు అత్యంత ఘనంగా జరిగే వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరానున్నారు. వీరభద్రస్వామి వారు ముఖ్యంగా కన్నడియులకు ఇలవేలుపు కావడంతో అత్యధిక సంఖ్యలో కన్నడ భక్తులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా భక్తులకు మంచినీరు, ఉచిత అన్నదానం, వసతి గృహాల సదుపాయం తోపాటు తదితర మౌలిక సౌకర్యాలను ఆలయ అధికారులు కల్పించారు. ఉత్సవాలల్లో ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు రాయచోటి డిఎస్పి కృష్ణమోహన్, అర్బన్ సీఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేస్తున్నారు. ఉత్సవ కమిటీ లేకుండా మొట్టమొదటిసారిగా వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నడం విశేషం

# బాలల్లో దేశభక్తిని అలవర్చడానికే ఈ ప్రయత్నం



పీలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:

బాలబాలికల్లో విద్యార్థి దశ నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావాలను అలవర్చడంతోపాటు వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి ఈ శిక్షణ ద్వారా ప్రయత్నించినట్లు శ్రీభువన విద్యాలయం వ్యవసాపకురాలు జి.ఉమా రమాదేవి తెలిపారు. పీలేరు పట్టణ శివారులో చిత్తూరు మార్గంలోని శ్రీభువన విద్యాలయంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రెండు రోజుల శిక్షణా కార్యక్రమం శనివారం ముగిసింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 350 మంది విద్యార్థులకు శిష్యన ఇవ్వడానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి 8 మంది శిక్షకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఉమారమాదేవి మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ అంటే తెలుగులో బాలభటులు అని అర్థమని అన్నారు. బాలబాలికల్లో దేశభక్తిని, క్రమశిక్షణను అలవర్చుడానికి, వారిని సమాజ సేవకులుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. స్కౌట్ అండ్ గైడ్స్ అంటే తెలుగులో బాలభటులని అర్థమని అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా స్థాయిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తమ విద్యాలయం వేదిక కావడం తమకెంతో సంతోషంగా ఉందని అన్నారు. పిల్లల్లో వ్యక్తిత్వాన్ని పెంచడం, మంచి ఆరోగ్య అలవాట్లను నేర్పడం, చేతి వృత్తుల్లో శిక్షణ ఇవ్వడం, వారికి ఉపయోగకరమైన నైపుణ్యాలను నేర్పడం, సమగ్ర సేవా స్ఫూర్తిని అలవర్చడం స్కౌట్ అండ్ గైడ్స్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో హిందుస్థాన్ స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర కార్యదర్శి దోమ చెన్నారెడ్డి, జిల్లా కార్యనిర్వాహక కమిషనర్ గమిడి స్వర్ణలత, స్కౌట్ మాస్టర్స్ దివాకర్ రెడ్డి, తేజ రెడ్డి, సుదర్శన్, ఠాగూర్ నాయక్, గైడ్ కెప్టన్స్ నర్మద, ఝాన్సీ రాణి, శ్రీ భువన విద్యాలయం ప్రిన్సిపాల్ గుణ లక్ష్మి, పాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విధ్యార్థులకు కంటి పరీక్షలు

దువ్వూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



పుల్లారెడ్డి పేట జిల్లా పరిషత్ హైస్కూల్‌లో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు శనివారం ఉచితంగా కంటి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సహాయకుడు చంద్రమౌళి తెలిపారు. విద్యార్థులకు అవసరమైన కంటి పరీక్షలు నిర్వహించి వారికి మందులను పంపిణీ చేశామన్నారు. అలాగే దృష్టిలోపం ఉన్న విద్యార్థులను గుర్తించి 18మందికి కంటి అద్దాలు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శివకుమార్, వైద్య సిబ్బంది సువర్ణ, శ్రావణి, రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముగిసిన మాఘమాస పూజలు

గోపవరం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

మండలంలోని వల్లేరవారి పల్లె గ్రామంలో వెలిసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు మాఘ మాస ప్రారంభ పూజలు శనివారంతో ముగిశాయి. నాల్గవ చివరి శనివారం సందర్భంగా స్వామి వారికి పలు రకాల ప్రత్యేక పూజ కార్యక్రమం ప్రత్యేక పుష్పాలతో అష్టోత్తర నామావళి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ మార్చి 1 వ తేదీన స్వామివారికి కాశీ విశ్వేశ్వరుని జలం, కుంభమేళా త్రివేణి సంగం (గంగ, యమునా, సరస్వతి) జలం తో అలాగే పలు రకాల నదుల జలం తో మూల విరాట్ కి సంప్రోక్షణ కార్యక్రమం ఉంటుందని స్వామి వారికి కేవలం సముద్ర,నదుల జలాల తోనే అభిషేక కార్యక్రమం ఉంటుందని ఆ జలాలను ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ జలమును తీసుకొని వెళ్ళటం వలన కుంభమేళకు వెళ్ళని వాళ్ళు,ఈ జలములు తీసుకుని వెళ్లి గృహంలో, పాడిపంటలకు వాడటం వల్ల కుంభమేళాకు వెళ్లి వచ్చిన అంత ప్రయోజనము ఫలితం ఉంటుందని పలువురు వేద పండితులు తెలిపారు అని తెలియజేశారు,తదుపరి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించడం జరిగినది ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొనడం జరిగినది

## క్రమశిక్షణతో విద్యాబుద్దులు నేర్చుకోవాలి

సిద్దవటం, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



క్రమశిక్షణతో విద్యాబుద్దులు నేర్చుకోవాలని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్‌రెడ్డి విద్యార్థులకు సూచించారు. మండలంలోని మాధవరం-1 గ్రామం హ్యాపీ కిడ్స్ హైస్కూలు 18వ యానివర్శిడే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర తెదేపా అధికార ప్రతినిధి మేడా విజయ శేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంస్థల అధినేత అనిల్‌కుమార్‌రెడ్డి విద్యార్థినీ విద్యార్థులకు మంచి విద్య కల్పించడం ఎంతో మంది ఇక్కడ చదువుకున్న విద్యార్థులు ఉన్నతమైన స్థాయిలోకి వెళ్లారన్నారు. విద్యతో పాటు క్రీడారంగంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 24 ,25 న పులివెందులకు రానున్న మాజీ సిఎం

పులివెందుల,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:



మాజీ ముఖ్య మంత్రి వైకాపా అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 24 ,25 వ తేదీలలో పులివెందులలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో బాకరాపురం లోని హెలిప్యాడ్ ను శనివారం అర్బన్ సిఐ నరసింహులు పరిశీలించారు. మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 24 వ తేది ఉదయం పులివెందుల కు చేరుకొని ఆయన వ్యక్తిగత క్యాంప్ కార్యాలయం నందు కార్యకర్తలకు అందుబాటులో ఉండనున్నారు.25 బ తేదిన రాజారెడ్డి ఆసుపత్రి స్థానంలో నూతనంగా నిర్మించిన ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి నీ మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించను న్నారు. దీనితో పులివెందుల రెండు రోజుల పర్యటన ముగియనుంది. మాజీ సిఎం పర్యటన సందర్భంగా బందోబస్తులో భాగంగా అర్బన్ సిఐ నరసింహులు పరిశీలించారు.

# పరిశోధనలతోనే ప్రతిభ వెలికి


4వ పేజీలో





## విద్యార్థులకు కిట్లను అందజేసిన నల్లారి సోదరులు



విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు అందజేస్తున్న దృశ్యం

**పీలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

పీలేరు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, పట్టణంలోని ఉర్దూ జడ్పీ హైస్కూల్ పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ప్యాడ్, పెన్ను, పెన్సిల్, పేపర్ నల్లారి రియాజ్ ఫైరోజ్ పలువురు ముస్లింలు కిట్లను ఉచితంగా అందజేశారు. విద్యార్థులు చదువుల్లో ముందు చూపుతో రాణించాలని చదువుకుంటే విద్యార్థులకు భవిష్యత్తు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రెజరర్ షాజహాన్, సెక్రటరీ మోహుద్దీన్ భాష (బుజ్జు) సుహేల్, వర్కింగ్ సెక్రటరీ రిజ్వాన్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## 143 జీవోను రద్దు చేసి ఆరోగ్య శాఖను రక్షించండి

**తొండూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

143 జీవోను రద్దు చేసి అంపశయ్యపై ఉన్న ఆరోగ్యశాఖను రక్షించాలని కడప జిల్లా తెలుగు నాడు మెడికల్, హెల్త్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పెండ్లికట్ల మల్లయ్య కోరారు. ఉద్యోగులను ఐక్య పర్చడంలో భాగంగా తొండూరులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆరోగ్య శాఖ లో ప్రవేశపెట్టిన 143/32 బి.వీ ద్వారా ఆరోగ్య శాఖ అనారోగ్య శాఖ అయింది. ఒక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధి లో జనాభా ప్రాతిపదికన ఇద్దరు డాక్టర్లు, ముగ్గురు స్టాఫ్‌నర్సులు, ఒక ల్యాబ్ టెక్నీషియన్, ఒక ఫార్మసీస్ట్,ఒక ఎఫ్ఎన్వో, ఒక సి. హెచ్. ఓ,లేదా ఏం. పి. హెచ్.ఈ. ఓ, ఒక పబ్లిక్ హెల్త్ నర్సు లేదా హెల్త్ ఎడ్యుకేటర్, ఒక ఆడ ఆరోగ్య పర్యవేక్షకురాలు,ఒక మగ ఆరోగ్య పర్యవేక్షకుడు, ఒక ఎల్ డి కంప్యూటర్/ జూనియర్ అసిస్టెంట్ / లేదా సీనియర్ అసిస్టెంట్ మరియు ఒక అటెండర్ తో 14 మంది తో పోస్టులు కుదించారన్నారు. కానీ ఇది జనాభా ప్రాతిదిక ప్రకారం జరుగ లేదన్నారు. దీంతో సిబ్బంది అటు ప్రజలకు సేవలు పూర్తిగా అందించ లేక ఇటు కుటుంబ బాధ్యతలు సరిగా నిర్వహించ లేక మానసిక క్షోభకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. అంతే కాకుండా రాబోయే రోజుల్లోఅన్ని క్యాడర్ లు పూర్తిగా రద్దు అయ్యే అవకాశం ఉందన్నారు . ఈ 143/32 బి.వీ రద్దు కోసం ఆంధ్ర ప్రదేశ్ తెలుగునాడు మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్య వర్గం పిలుపు మేరకు వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులందరూ ముఖ్య మంత్రి దృష్టికి తీసుకు వెళ్ళడానికి పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టడం, ప్రజా ప్రతినిధులకు, ఆరోగ్య శాఖ మంత్రి ఈ జీవో రద్దు కోసం వినతి పత్రాలు అందచేసినట్లు తెలిపారు.

## ఘనంగా ఉయ్యాలవాడ వర్ధంతి వేడుక



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి వర్ధంతి కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, ఇతర అధ్యాపకులు, విద్యార్థులు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి చిత్రపటానికి పుష్ప నివాళులు అర్పించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటాన్ని ఆరంభించిన తొలి పోరాట యోధుడు ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి అని తెలిపి, ఉయ్యాలవాడ నరసింహా రెడ్డి జీవిత చరిత్రను వివరించి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శనీయమన్నారు. ఈ సందర్భంగా ఉయ్యాలవాడ జీవిత చరిత్ర గురించి స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత, విద్యార్థులు కార్యక్రమంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ, స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్. నివేదిత, అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్. జయమ్మ, డాక్టర్ రాజేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

## చల్లా రాజన్న ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 21 ప్రభాతవార్త**



పట్టణంలో గత మూడేళ్లుగా టిడిపి బీసీ నాయకులు శ్రీకృష్ణాలయ యాదవ సేవా కమిటీ అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం, ప్రతినెల పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం మైదుకూరు రోడ్డు లోని అన్వర్ హాలు ఎదురుగా ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ప్రొద్దుటూరు వాసులే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో పేదల పాల్గొని తమ సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా రవి శంకర్ యాదవ్ మూరబోయిన శ్రీనివాస్ యాదవ్ సీతంపల్లి రమణ నల్లం రవి శంకర్ బంగి శివ యేసునాథరెడ్డి బోడెం ప్రసాద్ నాయి బ్రాహ్మణ సంఘం శ్రీనివాసులు జయచంద్ర యాదవ్ చింతల రాఘవేంద్ర యాదవ్ పూల బాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలకు సీరియల్ నెంబర్ తప్పనిసరి

**సుండుపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**



సుండుపల్లి పోలీస్ స్టేషన్ నందు రాయచోటి రూరల్ సీ ఐ వరప్రసాద్, సుండుపల్లి ఎస్సై ముత్యాల శ్రీనివాసులు వీరబల్లి ఎస్ఐ మోహన్ నాయక్ ప్రతి ఆటోకి సీరియల్ నెంబర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలన్నారు మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని, పోలీస్ సీరియల్ నెంబర్ లేని ఆటోలను సీజ్ చేస్తామన్నారు.

## గుజిరీలో అగ్ని ప్రమాదం

**పీలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

పట్టణ శివారు ప్రాంతం రాజీనగంకాలనీలోని పాత ఇనుప సామాన్ల దుకాణంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. దీని పక్కన చెత్తకుప్పకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడంతో కాలుకుంటూ పాత సామాన్ల దుకాణానికి మంటలు వ్యాపించాయని స్థానికులు చెప్పుతున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక కేంద్రం సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. పాత ఫ్లాన్ సామాన్లు, చెడిపోయిన ఫ్రిజ్లు, ఇతర ఎలక్ట్రికల్ వస్తువులు అన్ని కాలిపోయాయని దుకాణ యజమాని ఖాటించలి బోరున విలపించాడు. ఈ ప్రమాదంలో ధాటికి దట్టమైన పొగ వ్యాపించడంతో ఇరుగుపొరుగున నివాసముంటున్న ప్రజలు బెంబేలెత్తిపోయారు. ఏమేరకు నష్టం జరిగిందనేది అంచనాల నివేదికను అధికారులకు అందజేస్తామన్చ్ అగ్నిమాపక కేంద్రం అధికారి మస్తాన్ తెలిపారు..



మంటలు ఎగసిపడుతున్న దృశ్యం

## గ్రీవెన్స్‌సెల్ వింగ్ అధ్యక్షుడుగా సంతోష్‌కుమార్‌రెడ్డి

**సుండుపల్లె, పిబ్రవరి 22, ప్రభాతవార్త :**



వైస్సార్సీపీ పార్టీ అధ్యక్షుడు వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మండలం పెద్దినేని కాల్వ గ్రామం మన్యవారిపల్లికు చెందిన మాన్యం. సంతోష కుమార్ రెడ్డీని అన్నమయ్య జిల్ల నియోజకవర్గ గ్రీవెన్స్ సెల్ వింగ్ అధ్యక్షుడు గా నియమించడం జరిగినందుకు గాను మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డీ కి మరియు ఎం ఎల్ ఎ ఆకేపాటి అమర్నాధ్ రెడ్డీ కి పార్టీ కార్యకర్తలు మరియు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియ జేశారుచేసారు .

## వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బసవరాజు

**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా సమ్మెట బసవరాజు నియమిస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గంలో సీనియర్ నాయకులైన బసవరాజుకు తగిన ప్రాధాన్యత కల్పించారు. ఈ సందర్భంగా బసవరాజు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర బీసీ కార్యవర్గంలో స్థానం కల్పించినందుకు రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రమేష్ యాదవ్, కడప ఎంపీ అవినాష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రవీంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి అంజద్ భాష, కడప మేయర్ సురేష్ బాబు లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కోసం కృషి చేస్తానన్నారు.

## మండల రైతుల ఆన్ లైన్ సమస్యను పరిష్కరించాలి

**పోరుమామిళ్ల రూరల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



మండల రైతుల ఆన్‌లైన్ సమస్యను పరిష్కరించి జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోరుమామిళ్ల మండలం రైతులు ఆన్లైన్ కొరకు దరఖాస్తు చేసుకొని కొన్ని రోజులు గడిచిన ఇంతవరకు ఆన్లైన్ కావడం లేదని ప్రజలు ఆవేదన చెందుతున్నారన్నారు. గ్రామపంచాయతీలలో దరఖాస్తులు చేసుకొని చాలా కాలం నుండి రైతులు ఆన్లైన్ కొరకు తిరుగుతున్న ఆన్లైన్ జరగడంలేదని గ్రామపంచాయతీ వీఆర్వోలు వేల రూపాయలు డబ్బులు డిమాండ్ చేస్తున్నారని రైతులు వారి బాధను మా దృష్టికి తీసుకురావడం జరిగి జరిగిందన్నారు.మండలంలో దాదాపు 1200 రైతులు దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయని ప్రతిరోజు కార్యాలయం చుట్టూ తిరుగుతున్న పనులు జరగడం లేదని కొంతమంది వీఆర్వోలు లక్షలు రూపాయలు ఆన్లైన్ కొరకు డిమాండ్ చేస్తున్నారన్నారు. ఈ విషయాలపైన సోమవారం నుండి జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి దరఖాస్తు రూపంలో తీసుకుపోతామన్నారు.

## పదవి పట్ల బాధ్యతగా వ్యవహరిస్తా

**పెండ్లిమర్రి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి మండలం కొండూరు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు మాజీ సర్పంచ్ మోపూరి రాజారెడ్డి పార్టీకి చేసిన సేవలను గుర్తించి అధిష్టానం ఆయనను వైసీపీ పంచాయతీ వింగ్ జాయింట్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనకు ఈ పదవి ఇచ్చిన మాజీ సీఎం వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి ఎప్పటికీ రుణ పడి ఉంటానని, తనకిచ్చిన ఈ పదవికి సహకరించిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు పోచంరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డికి, పార్లమెంటు సభ్యులు అవినాష్‌రెడ్డికి, వైసీపీ కమలాపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి, సి.కె. దిన్నె జడ్పీటీసీ నరేన్ రామానుజన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## మండల అభివృద్ధికి అందరూ సహకరించాలి




**పెండ్లిమర్రి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా పరిషత్ వైస్‌ఛైర్మన్ బాలయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీపీ వరలక్ష్మీ అధ్యతోన జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ మండల అభివృద్ధికి సహకరించాలని అధికారులను, నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, ఈవోపీఆర్డీ రఘునాథ్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తులు స్వీకరణ

**పెనగలూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**

మండలంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు ఆరవ తరగతి లో చేరుటకు ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి 31వ తేదీ వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడునని పాఠశాల ప్రిన్సిపాల్ సహజ బ్లెస్సి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ యస్ సీ, యస్ టీ విద్యార్థులు 01.09.201131.08.2015 మరియు ఓసి, బీసీ విద్యార్థులు 1.09.2013 31.8.2015 మధ్య జన్మించి ఉండాలన్నారు. అలాగే యస్.సీ, యస్ టీ విద్యార్థుల రూ.75ల, ఓసి, బీసీ విద్యార్థుల రూ.150 లు పరీక్ష రుసుము చెల్లించాలని తెలిపారు. పరీక్ష ఏప్రిల్20 వ తేదీన ఉదయం 10 గంటల నుండి 12 గంటల మధ్యలో స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో ఉంటుందని 5వ తరగతి సిలబస్ ఉంటుందని కావునా ఆసక్తి గల విద్యార్థులు అప్లై చేసుకోవాలని ఆయన తెలిపారు.

## 20000 చోరీ

**పీలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**



హౌసింగ్లో కాలనీ ఇళ్లు మంజూరు చేపించామని మాయమాటలు చెప్పి రూ. 20 చోరీ చేసిన సంఘటన పీలేరు పట్టణం తిలకివీధిలో చోటు చేసుకుంది. వివరాలిలావున్నాయి. స్థానిక తిలక్ వీధికి చెందిన గుల్జార్బగం ఒంటరిగా జీవనం సాగిస్తోంది. శుక్రవారం ఓ వ్యక్తి మాస్క్ ధరించి గుల్జార్బగం ఇంటి వద్దకు వెళ్లి మీకు కాలనీ ఇళ్లు వచ్చిందని చెప్పాడు. మీ కుమారుడితో కూడా మాట్లాడడం జరిగిందని, మొత్తం రూ.30 వేలు చెల్లించాల్సి ఉండగా, మీ కుమారుడు రూ. 10 వేలు ఇచ్చాడని నమ్మబలికాడు. మిగిలిన రూ.20 వేలు నీ దగ్గర తీసుకోమని చెప్పాడని చెప్పడంతో ఆమె నిజమేనని నమ్మి రూ. 20 వేలు ఆ దుండగునికి ఇచ్చింది. ఈ విషయం మీ కుమారుడికి చెబుతానని ఆమె వద్ద నుంచి ఫోన్ తీసుకుని.. పని చేయలేదని చెప్పి ఆ ఫోన్ సిమ్కార్డు తీసి తిప్పంచి వేసి ఆమెకు ఇచ్చి వెళ్లిపోయాడు. అనంతనం ఆమె కుమారుడు తిరుపతి నుంచి ఇంటికి రాగా మోసపోయిన విషయం బయట పడింది. బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## సీసీ కెమెరాలు ఏర్పాటు

**వీరపునాయునిపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

వీరపునాయునిపల్లి, పాలగిరి, అయ్యవారిపల్లి క్రాస్, తదితర ప్రాంతాల్లో 48 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఎస్సై మంజునాథ తెలిపారు. జిల్లా ఎస్పీ ఉత్తర్వుల మేరకు పబ్లిక్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీలో భాగంగా పాలగిరి గ్రామానికి చెందిన ప్రతిభా బయోటెక్ సీడ్స్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ సహాయంతో గ్రామాలలోని ప్రధాన అన్ని రహదారులను కలుపుతూ, ముఖ్యమైన ప్రదేశాలలో జన సంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో సుమారు 48 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని ప్రజలను కూడా స్వతహాగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు. వేసవికాలం అయినందున ఎక్కువగా దొంగతనాలు జరిగే అవకాశం ఉన్నది కావున ప్రజలు వారి విలువైన బంగారు ఆభరణాలు, డబ్బులను జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. ఒంటరిగా వెళ్లే మహిళలు విలువైన ఆభరణాలు వేసుకుని వెళ్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై చెప్పారు.

## ఈనెల 24న సామాజిక తనిఖీ

**కలకడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మండలంలో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఏపీవో చెన్నకేశవులు తెలిపారు.మండల కేంద్రమైన కలకడ మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీవో అబ్దుల్ రహీం ఆధ్వర్యంలో గత ఏడాది ఏప్రిల్ మాసము నుండి మార్చి చివరి వరకు మండలంలోని 16 గ్రామ పంచాయతీ లలో జరిగిన ఉపాధి హామీ పనులపై ఈనెల 11వ తేదీ నుండి 23వ తేదీ వరకు గ్రామాల్లో డీఆర్పీలు, ఎస్ఆర్పిలు కలసి ఉపాధి పనులపై తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో ఈనెల 24వ తేదీన ఉదయం 10 గంటలకు బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ బహిరంగ సభకు ఉపాధి హామీ సిబ్బంది, మండలంలోని వివిధ శాఖ అధికారులు, హాజరుకావాలని కోరారు.

## మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా షేక్ మస్తాన్

**కలకడ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**



వై.ఎస్.ఆర్.సి.పి అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, పీలేరు అసెంబ్లీ నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడిగా కలకడకు చెందిన షేక్ మస్తాన్ అహ్మద్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా షేక్ మస్తాన్ అహ్మద్ మాట్లాడుతూ, తనపై నమ్మకాన్ని ఉంచి ఈ అత్యంత బాధ్యతాయుతమైన పదవిని అప్పగించిన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రత్యేకంగా మాజీ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి, రాజంపేట ఎంపీ పెద్ది రెడ్డి మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి లకు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉయ్యాలవాడ నరసింహారెడ్డికి ఘన నివాళులు



**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాత వార్త :**

స్థానిక కొర్రపాడు రోడ్డులోని ఉయ్యాలవాడ నరసింహారెడ్డి కాంస్య విగ్రహానికి రేనాటి సూర్య చంద్రుల సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైవీ స్వరూప్ కుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వర్ధంతి సందర్భంగా కొరపాడు రోడ్డులోని ఆయన విగ్రహానికి శనివారం పూలమాల అలంకరించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ వైవి స్వరూప్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బ్రిటిష్ పాలకుల దుర్మార్గపు పాలనను వ్యతిరేకించి సిపాయిల తిరుగుబాటుకు పది సంవత్సరాలు ముందే 1847 వ సంవత్సరంలో ఆంగ్లేయులను ఎదిరించి పోరాడిన ప్రథమ స్వాతంత్ర సంగ్రామ యోధుడు రేనాటి సూర్యుడు భరతమాత ముద్దుబిడ్డ తిరుమలేశు తొలి గడప కడప గడపలో జన్మించిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జీవితం భావితరాలకు ఆదర్శనీయం, ఆచరణీయం, మార్గదర్శనీయమని పేర్కొంటూ ప్రతి ఏటా రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి జయంతి, వర్ధంతి లను ఘనంగా నిర్వహిస్తూ భవిష్యత్ తరాలకు ఆ మహనీయుని దేశభక్తి త్యాగనిరతి సేవా తత్పరత అకుంఠిత దీక్ష, దక్షతలను అందించడమే మా లక్ష్యం అని ప్రతి భారతీయుడు ఇటువంటి మహనీయుల చరిత్రను తెలుసుకొని ముందు తరాలకు అందించే దిశగా ప్రయత్నం చేయాలని ఈ మహా యజ్ఞంలో భాగస్వాములమైన రేనాటి సూర్యచంద్రుల సేవా సంఘం కార్యవర్గం అందరము అదృష్టవంతులం అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు టిటిడి బోర్డు మాజీ సభ్యులు టంగుటూరు మారుతీ ప్రసాద్, కోశాధికారి కోట ఓబుల్ రెడ్డి, రామచంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు పద్మ వీరన్న, ఎడవల్లి రమణయ్య, రామాంజనేయ రెడ్డి, గగుటూరి దస్తగిరి,డాక్టర్ పగిడేల నరసింహారెడ్డి రెడ్డి, సంఘం నాయకులు నారుపల్లి జగన్మోహన్ రెడ్డి, రమణారెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉయ్యాలవాడ స్పూర్తిని అలవరచుకోవాలి



**పులివెందుల, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**

ప్రతిఒక్కరు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి పోరాట స్పూర్తిని అలవరచుకోవాలని ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి సతీమణి భూమిరెడ్డి ఉమాదేవి అన్నారు. పులివెందులలో శనివారం ప్రథమ స్వాతంత్ర సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి 178వ వర్ధంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వంతంత్ర సంగ్రామంలో ఉయ్యాలవాడ పోరాడిన తీరును ఆమె వివరించారు. ఈ కార్యక్రమం లో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**రామసముద్రం పిబ్రవరి22 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలోని మనేవారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించిన పూజలు చేసి అనంతరం మల్లికార్జున స్వామి, నవగ్రహాలు, గణపతి, అభయాంజనేయ స్వామి,కాల భైరవుడు, దక్షిణా మూర్తి, చండీశ్వరుడు, సుబ్రహ్మణ్య స్వామి,నవగ్రహాలు, ధ్వ జ స్తంభాన్ని ప్రతిష్ఠించగా భక్తులు పెద్ద ఎత్తున ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. గ్రామస్తులు ఆధ్వర్యంలో గొప్ప అన్నదానం నిర్వహించారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**కురబలకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**



మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో రెండవ రోజు అశ్వ 2కె-25 జాతీయ స్థాయి టెక్నోకల్చరల్ స్పోర్ట్స్ ఫేస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. దీనిని పురస్కరించుకొని డిజే ధిల్ హీరోయిన్ నేహాశెట్టి గాన కచ్చేరి ఆలరించింది. మొదటి రోజున సినీగాయకుడు షమీర భరద్వాజ్, దీపు, హారిక నారాయణ్‌చే నిర్వహించిన గాన కచేరి యువతను ఊర్రూతలూగించింది. ఇందులో భాగంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనపరచిన విద్యార్థిని, విద్యార్థులకు జ్ఞాపికలు, బహుమతులను కళాశాల కరస్పాండెంట్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఆర్‌ఆర్ అకాడమి ఛైర్మెన్ నాదేళ్ళ ద్వారకనాథ్, ఈడి కీర్తి నాదేళ్ళలు ప్రధానంచేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్, కన్వీనర్ డాక్టర్ కమాల్‌బాషా, డీన్ తులసీరామ్‌నాయుడు, పిఆర్‌ఓ మారుతిప్రసాద్, విభాగాదిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ టీయూసీ అధ్యక్షుడుగా షబ్బీర్

**పీలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:**



నియోజకవర్గ వైఎస్సార్టీయూసీ అధ్యక్షుడుగా పీలేరుకు చెందిన షేక్ షబ్బీర్ ను నియమిస్తూ వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా శనివారం పీలేరులో షబ్బీర్ మాట్లాడుతూ వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ విభాగంలో నియోజకవర్గ అధ్యక్షుడిగా తన నియామకానికి సహకరించిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల. రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా నరసింహారెడ్డి వర్ధంతి



**వాల్మీకిపురం ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

భారతదేశంలో ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి అని జిల్లా జనవిజ్ఞాన వేదిక అధ్యక్షుడు ప్రభుచరణ్ అన్నారు. శనివారం స్థానిక జిల్లా పరిషత్తు ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నరసింహారెడ్డి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉయ్యాలవాడ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుచరణ్ మాట్లాడుతూ 1857 నాటి మొదటి భారత స్వాతంత్ర్య యుద్ధానికి పదేళ్ల ముందే బ్రిటీషు దుష్ట పాలనను ఎదురించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ధీరుడు ఉయ్యాలవాడ అన్నారు. 1846 జూన్ నెలలో మొదలైన నరసింహారెడ్డి తిరుగుబాటు 1847 ఫిబ్రవరి 22న ఆయన మరణంతో ముగిసిందన్నారు. దేశంలో ప్రజలను బానిసలను చేసి దేశ సంపదను దోచుకుంటున్న తెల్లదొరలను ఎదురించిన ఏకైక ప్రజా పాలెగాడు నరసింహారెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, ఉపాధ్యాయులు పుష్పలత, ఉమాదేవి, వెంకటేశ్వర, నాగేశ్వర్, విద్యార్థులు, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశ్వంలో క్యాంపస్ డ్రైవ్



**కురబలకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**

అంగళ్ళుకు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబిఏ బిటెక్ చివరి సంవత్సరం చదివే విద్యార్థులకు క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. బెంగుళూరుకుచెందిన డిఎంఎక్స్ ఐటి సర్వీస్ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు బిటెక్ ఎంబిఏ విద్యార్థులు 37మంది పాల్గొనగా 9మంది విద్యార్థులు ఉద్యోగాలకు అర్హత సాధించారని ఆయన తెలిపారు. వీరికి ఏడాదికి గరిష్టంగా మూడునుంచి నాలుగు లక్షల వరకు వేతనం కంపెనీ ఇవ్వనున్నట్లు ప్లేస్‌మెంటు ఆఫీసర్ కేధార్‌గౌరవ్ తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఛైర్మెన్ ఎం.ప్రభాకర్‌రెడ్డి అభినందించారు. ఈకార్యక్రమంలో డిఎంఎక్స్ మేనేజర్ సిద్దేశ్వర్, హెచ్ఆర్ లక్ష్మీపతి, కళాశాల ప్రిన్సిపాల్ డి.రమణారెడ్డి, ప్లేస్‌మెంటు ఆఫీసర్ కేదార్‌గౌరవ్, అధ్యాపకులుపాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన అదికారులకు శిక్ష తప్పదు

**ఒంటిమిట్ట పిబ్రవరి22 ప్రభాతవార్త:**



అవినీతికి పాల్పడ్డ ఆదికారులు గానీ, పార్టీలతో సంబందం లేకుండా ప్రజాప్రతినిదులకు గానీ శిక్ష తప్పదనిటిడిపి రాష్ట్ర ఆదికార ప్రతినిది మేడా విజయశేఖర్‌రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం ఆయన స్దానిక హరితా హోటల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లడుతూ మండలంలో ఎన్నడూలేని విధంగా ఆవినీతి జరిగిందన్నారు. మండలంలో ఎమి జరుగుతుందో తెలియడం లేదన్నారు. కేవలం 6 నెలలలో 30 లక్షల ఆవినీతి జరిగిందన్నారు. ఆవీనీతి పాల్పడ్డ ఆదికారులును గానీ ప్రజాప్రతినిదులను గానీ వదిలే ప్రసక్తే లేదన్నరు. ఆవినీతి పాల్పడ్డ ఇద్దరు ఆదికారులు సస్పండ్ ఆయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దీలిప్, రఘురాంరెడ్డి, గంగిరెడ్డి, బివిరమణ, విజయరామయ్య, దత్తాత్రేయ, వెంకటేశ్వర్లు, బాబు, మౌలాలి,రోశయ్య, మదన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు తరలిరండి.

**చిట్వేలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండల పరిధిలోని శివాలయాలు సంబరాలకు సిద్ధమవుతున్నాయి. స్థానిక శ్రీ శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయం లోనూ, శ్రీభద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం నందు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శివాలయంలో ప్రత్యేక అలంకరణ, అభిషేకం, అన్నదానం సాయంత్రం కళ్యాణం, రాత్రి లింగోద్భవ కార్యక్రమం ఉంటుందని పెద్దలు తెలిపారు. కాగా శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో 26వ తేదీ ప్రత్యేక పూజలు, అన్నదానం, 27న స్వామి వారి కళ్యాణం, రాత్రి లింగోద్భావ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ పెద్దలు తెలిపారు. అందరూ ఆహ్వానితులని పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

## మాఘమాసంలో శ్రీ వారికి ప్రత్యేక పూజలు

**బద్వేలు అర్బన్ ,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :**



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాలతో పాటు స్వామికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. శనివారం నాటి పూజలలో ప్రత్యేక ఉభయదాతలుగా పబ్బతి చక్రపాణి, సతీమణి శ్రీదేవి, చెవుల వెంకటేశ్వర్లు, సతీమణి, నాగమణి, జింక వెంకటనరసయ్య సతీమణి హరిత కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే వీరితో పాటు ఆర్య వైశ్య వర్తక సంఘం కమిటి మెంబర్ మదళ్లపల్లె సత్యంకు ఆలయ నిర్వాహకులు వల్లంకొండు వెంకటరమణ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందించారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు, భక్తి, శ్రద్దలతో స్వామివారినిదర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆలయనిర్వాహకులు వి.వి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆమర్‌నాద్‌రెడ్డిని కలిసిన యూత్ ఆద్యక్షుడు ఓబుల్‌రెడ్డి

**ఒంటిమిట్ట పిభ్రవరి22ప్రభాతవార్త:**

నియెజకవర్గ వైకాపా యూత్ ఆద్యక్షుడుగా ఎన్నిక మండలానికి చెందిన ఓబుల్‌రెడ్డి రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి ఆమర్‌నాద్‌రెడ్డిని కలిశారు. తనకు ఈ పదవిని కేటాయించినందుకు ఆయన దన్యవాదాలు తెలియజేశారు.కలిసిన వారిలో పంచాయతీ రాజ్‌వింగ్ ఆద్యక్షులు లక్ష్మీనారాయణరెడ్డి, సర్పంచ్ శివనారాయణ, మల్‌రెడ్డి తదితరులు వున్నరు.


## CHANGE OF NAME

I Narayana Ankireddypalli S/O Obanna,T.Soudaravaripalli(Vi),B.Mattam(M),Kadapa (Dt.),A.P.-516503. Declare that My name is wrongly recorded in in my son Om Sai Karthik Reddy Ankireddypalli school records and my name was corrected from Narayana Reddy Ankireddypalli to Narayana Ankireddypalli.

## ప్రోటోకాల్ వివాదంపై కౌన్సిలర్లు ఆగ్రహం

### కౌన్సిల్‌మీట్ హాలులో బైఠాయించి నిరసనలు



**మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
వార్డుల్లో మున్సిపల్ అధికారులు ప్రోటోకాల్ పాటించడం లేదంటూ కౌన్సిల్‌మీట్‌లో వైకాపా కౌన్సిలర్లు, వైస్‌ఛైర్మెన్‌లు ఆగ్రహానికి గురయ్యారు. కౌన్సిల్‌మీట్ హాలులో బైఠాయించి అధికారులకు వ్యతిరేకంగా నిరసనలు తెలిపారు. శనివారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిథిగా సమావేశానికి హాజరయ్యారు. తొలుత ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణంలో అభివృద్ధి పనులకు, ప్రజాసమస్యల పరిష్కారానికి సహకరించాలన్నారు. అనంతరం వైస్ ఛైర్మెన్‌లు జింకా చలపతి, నూర్‌ఆజాం, కౌన్సిలర్లు ఫర్జానారఫి, రాజేష్, ప్రసాద్‌లు మాట్లాడుతూ మహాశివరాత్రి సందర్భంగా ఆలయాల వద్ద పరిశుభ్రత, పారిశుధ్య నిర్మూళనకు చర్యలు తీసుకోవాలన్నారు. రంజాన్ మాసంలో మసీదుల వద్ద నీటి ఎద్దడి తలెత్తకుడా సౌకర్యాలు కల్పించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో అధికారులు ప్రోటోకాల్‌పై కౌన్సిలర్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే సమావేశం నుంచి వెళ్ళిన తరువాత వైకాపా కౌన్సిలర్లు ప్రోటోకాల్‌పై ఆగ్రహం చెందారు. వార్డుల్లో తమకు ప్రోటోకాల్ ప్రకారం ప్రాధాన్యత ఇవ్వడం లేదని కౌన్సిల్‌హాలులో బైఠాయించి నరసన తెలిపారు. కమీషనర్ ప్రమీల జోక్యం చేసుకొని ఇకనుంచి ప్రోటోకాల్‌ను విధిగా పాటిస్తామన్నారు. కౌన్సిల్‌లో సభ్యులు లేవనెత్తిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామన్నారు. ఈకార్యక్రమంలో డిఈ శ్రావణి, ఆర్ఓ నాగేశ్వర్‌రావు, మేనేజర్ మనోహర్, ఆర్‌ఐలు, టిపిఓ, టిడిపి కౌన్సిలర్ తులసీ రామక్రిష్ణ, వైకాపా కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## కరస్పాండెంట్‌చే పుస్తకం ఆవిష్కరణ

**మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
లెనిన్ రచించిన రాజ్యం–విప్లవం పుస్తకాన్ని శనివారం మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ విజయభాస్కర్ చౌదరి ఆవిష్కరించారు. శనివారం పట్టణంలోని మిట్స్ అతిథి భవనం వద్ద సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు, నాయకులు హరిశర్మ, నరసింహాలతో కలసి ఆయన పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌చౌదరి మాట్లాడుతూ విద్యావిధానంలో గత ముప్పై ఏళ్ళుగా వచ్చిన మార్పుల్లో వ్యక్తివాదం ముందుకు వచ్చి సామాజాకాభివృద్ది వెనక్కి పోయిందన్నారు. యువతలో స్పూర్తిని నింపడం ద్వారా కమ్యూనిజాన్ని, మార్క్సిస్టు నిజాన్ని మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

## విద్యాపరిరక్షణ కోసం ఉద్యమిస్తాం


ప్రజ్ఞావికాస ప్రశ్నాపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
ప్రభుత్వ విద్యాపరిరక్షణ కోసం ఉద్యమిస్తామంటూ యూటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, విజయభారతిస్కూల్‌లో శనివారం ఏపి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన ప్రజ్ఞవికాస పరీక్షకు విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సుబ్బారెడ్డి, యూటిఎఫ్ జిల్లా నాయకులు సుధాకర్‌నాయుడు, గాలి రవీంద్ర, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు సర్వేపల్లి నరసింహాలు, ప్రజ్ఞావికాస్ ప్రశ్నపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి నెలలో జరిగే పబ్లిక్ పరీక్షలకు ఈ ప్రశ్నాపత్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. విద్యారంగ సమస్యలపై నిత్యం పోరాడుతూ విద్యార్థుల సంక్షేమమే ధ్యేయంగా ఎస్ఎఫ్ఐ పనిచేయడం జరుగుతుందన్నారు. ప్రజ్ఞా వికాస పరీక్షలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల్లో చైతన్యం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అఫ్రీద్, జయబాబు, షమీర్, ప్రేమ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భూకబ్జాపై బాధితులు ఎమ్మెల్యేకు మొర

**మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
పట్టణ సమీపంలోని బికెపల్లికు చెందిన సర్వే నెంబర్ 423లో రెండవ లెటర్‌కు సంబంధించి రెండుఎకరాల 8సెంట్లు భూమి మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ కబ్జా చేశారంటూ బాధితులు శనివారం ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకు విన్నవించారు. చేనేత కార్మికులకు సంబంధించిన కబ్జానుంచి కాపాడాలంటూ వారు విన్నవించారు. సుమారు 77ప్లాట్లుకు సంబంధించిన భూమి కబ్జాచేసి ప్లాట్లును చదునుచేస్తూ కంచె ఏర్పాటు చేస్తున్నట్లు విన్నవించారు. న్యాయం జరగకపోతే ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెలుతామని తెలిపారు.


ఎమ్మెల్యేకు విన్నవిస్తున్న దృశ్యం

## అందరి సహకారం అవసరం

**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
నిమ్మనపల్లె మండలం తవళం అటవీ ప్రాంతంలో గల శివాలయంలో ఈనెల 25, 26న మహాశివరాత్రి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాలు అందరి సహకారం అవసరమని ఈఓ మంజుల తెలిపారు. శివాలయంలోని కళ్యాణమండపంలో మండల స్థాయి అధికారులతో బ్రహ్మోత్సవాల విజయవానికి చేపట్టాల్సిన పనులపై సమీక్ష సమావేశం జరిగింది. ఈసందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు, తొక్కిసలాటలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపిడిఓ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు రోడ్డుకు ఇరువైపులా చెట్లు తొలగించి పరిశుబ్రత చేయడంపై సర్పంచ్‌లకు సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో మంజుల, మాజీ ఎంపిపిలు రామక్రిష్ణ, రెడ్డప్పరెడ్డి, పార్లమెంటు బిసి అధికార ప్రతినిధి లక్ష్మన్న, పార్టీ అధ్యక్షులు రమణ, మాజీ అధ్యక్షులు రాజన్న, సర్పంచ్ రెడ్డప్ప, కొండవంక అధ్యక్షులు పుంగనూరు రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఈఓ

## జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా యర్రపురెడ్డి

**సుండుపల్లె, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
వైస్సార్సీపీపార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సుండుపల్లె మండలానికి చెందిన వైకాపా సీనియర్ నాయకులు యర్రపురెడ్డి ఆరంరెడ్డి ని అన్నమయ్య జిల్లా రైతు విభాగం అధ్యక్షుడిగా నియమించడం జరిగింది. పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని ముందుకు నడిపిం చడం వంటి కార్యక్రమాలు చేయడం మరియు ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాధ్ రెడ్డి ప్రోత్సాహంతో ఈ పదవి రావడంతో పార్టీ కార్యకర్తలు మరియు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేసారు.



## ఘనంగా సన్మానం

**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
నిమ్మనపల్లె మండలంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్‌కు ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి మాజీ ఎంపిపి, తవళం శివాలయం నిత్యఅన్నదాన కమిటీ ఛైర్మెన్ రామక్రిష్ణలు ఘనంగా సన్మానించారు. తవళంలో జరిగిన ఓ కార్యక్రమంలో తవళం దేవస్థానం తరపున సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూలమాలతో సత్కరించి శాలువలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామక్రిష్ణతో పాటు దేవస్థానం ధర్మకర్త సిఎం రెడ్డప్పరెడ్డి పాల్గొన్నారు.

## తాగునీటి కోసం మంత్రి దృష్టికి



**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
గత ఐదేళ్ళుగా గత ప్రభుత్వంలో తెలుగుదేశం సానుభూతి పరుల ఇళ్ళకు తాగునీరు ఇవ్వని ఘటన జిల్లాలోని నిమ్మనపల్లె మండలం వెంగంవారిపల్లె పంచాయితీ ముతకనవారిపల్లెలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాధితులు శివగంగిరెడ్డి అందించిన సమాచారం మేరకు ముతకనవారిపల్లెలో 9కుటుంబాలు నివాసం ఉండగా, అందులో రెండు కుటుంబాలు తెలుగుదేశం సానుభూతిపరులు ఉండడంతో వారి ఇళ్ళకు తాగునీటిసౌకర్యం లేకుండా గత ఐదేళ్ళుగా గడిపారు. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా పట్టించుకోకపోవడంతో ఆ ఇంటిలోవారు మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళేందుకు వెళ్ళారు. ఈవిషయంపై ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డిని వివరణ కోరగా తాము ఆ గ్రామానికి వెళ్ళి బాధితుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## తాగునీటికి అధిక ప్రాధాన్యత


మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**నిమ్మనపల్లె. ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
నిమ్మనపల్లె మండలంలో తాగునీటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని గ్రామ కార్యదర్శులతో ఎమ్మెల్యే షాజహాన్‌బాషాకోరారు. మండల కేంద్రమైన నిమ్మనపల్లె ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నరసింహులు అధ్యక్షతన శనివారం జరిగిన మండల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయితీ వారీగా తాగునీటిసమీక్షపై గ్రామ కార్యదర్శులు సంబంధిత ఇంజనీర్లతో చర్చించారు. రానున్న వేసవిలో మండలంలో ఎక్కడ కాని నీటిసమస్య ఉండరాదని సంబంధిత అధికారులకు సూచనలు ఇచ్చారు. మద్యాహ్నం 12గంటలకు ప్రారంభమైన మండలమీట్‌కు ఎమ్మెల్యే హాజరై మండల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా శాఖలవారీగా అధికారులతో ఆయన చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి, తహశీల్దార్, ఎస్ఐ తిప్పేస్వామి, ఏపిఎం మురళి, వ్యవసాయ అధికారి మురళి, ఎంఈఓలు పద్మావతమ్మ, నారాయణలు, బాహుదా ఛైర్మెన్ దేవేంద్రరెడ్డి, ఈఓఆర్‌డి చలపతిరావు, ఏఓ రమేష్, మండలంలోని ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. ఎంపిటిసిలు అందరూ హాజరుకాకపోవడంతో సమస్యలు అధికారుల దృష్టికి రాలేకపోయాయి. అనంతరం మండలంలోని వెంగంవారిపల్లె పంచాయితీలో సిఎం సహాయనిధి నుంచి మంజూరైన వారికి చెక్కులు పంపిణీ చేశారు.

## నీరు-నేల సంరక్షణే ప్రభుత్వ ధ్యేయం


నీరునేల సంరక్షణపై వివరిస్తున్న అధికారులు

**నిమ్మనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
నీరు–నేల సంరక్షణే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ధ్యేయమని కేంద్ర అధికారి డిపార్ట్‌మెంటు ఆఫ్ ల్యాండ్ రీసోర్స్‌పర్సన్ ఏపి, తమిళనాడు రాష్ట్ర ఇన్‌చార్జ్ ప్రకాష్‌కుమార్ అన్నారు. ఆయన ఇటీవల మండలంలోని ముష్టూరు గ్రామ పంచాయితీలోని కస్తూరిబా పాఠశాల ఆవరణంలో వాటర్‌షెడ్‌యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండేళ్ళక్రితం వెనుకబడిన గ్రామాలను గుర్తించి ఈ గ్రామాల్లో నీటిని సంరక్షించేందుకు వాటర్‌షెడ్‌ను ఏర్పాటుచేశామన్నారు. మండలంలో ముష్టూరు, కొండయ్యగారిపల్లె, రెడ్డివారిపల్లె గ్రామాల్లో వాటర్‌షెడ్లు ఏర్పాటు చేసి ఈ గ్రామాల రైతులకు చెందిన పలు పనులు చేపట్టామన్నారు. ఈకార్యక్రమంలో పీడి వెంకటరత్నం, వాటర్‌షెడ్ ఏపిడి లక్ష్మీనరసింహా, ఏపిఎం శ్రీనివాసులు, ఎంపిడిఓ పరమేశ్వర్‌రెడ్డి, సర్పంచ్‌లు చెంద్రాయుడు, మాజీ సర్పంచ్‌లు రమణ, రఫి, గ్రామస్థులు పాల్గొన్నారు.

## నిజాలు వెలికి తీయండి : కలమల్ల ప్రజలు

**యర్రగుంట్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**
మండలంలోని కలమల్ల గ్రామంలోని సిద్దేశ్వర స్వామి దేవాలయంపై రెండు వర్గాలు తారకరెడ్డి మరి కొంత మంది ప్రజలు. రామాంజనేయులు మరి కొంతమంది గ్రామస్తుల మధ్య గత కొంత కాలంగా కొనసాగుతున్న రగడ తమ దేవస్థానం అత్యంత పురాతనమైనది గత కొంతకాలంగా అధికారులకు ఫిర్యాదు.పురాతనం నుండి తమ రికార్డులను పరిశీలించి కరెక్ట్‌గా ఉంటే చేయండి అంటూ ఆర్డీవోకు విన్నపము. వీటన్నింటికీ కారణం ఈవో జగన్నాథం అంటూ రెండు వర్గాల వాదన. జమ్మలమడుగు ఆర్డీఓ సాయి శ్రీ దేవాదాయ కమిషనర్ శేష ఫణి వారి సిబ్బందితో కలిసి రెండు దేవాలయాలను రికార్డులను పరిశీలించారు. రెండు దేవాలయాలను పరిశీలించామని తదుపరి రికార్డులను అన్నింటినీ పరిశీలించి పై అధికారులకు తెలియజేస్తామని ఆర్డీవో తెలిపారు.



## న్యాయం కావాలంటూ ఆవేదన

### కలమల్ల పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగిన వ్యక్తి

**యర్రగుంట్ల ఫిబ్రవరి 22 ప్రభాతవార్త**
మండలం కలమల్ల పోలీస్ స్టేషన్ ఎదుట న్యాయం కోసం ధర్నాకు దిగిన ఓబులేసు తన భార్యను సెల్‌ఫోన్లో అసభ్య పదజాలంతో ఓ వ్యక్తి దూషించాడని ఎస్ఐ దృష్టికి తీసుకువెళ్లిన పట్టించుకోకుండా తననే బూతులు తిట్టడంతో ధర్నా దిగానని తెలిపిన ఓబులేష్.ఇప్పటికైనా ఉన్నతాధికారులు కలుగజేసుకొని తనకు న్యాయం చేయాలంటూ ఆవేదనతో ఇసుక ట్రాక్టర్లు డంపింగ్ విషయంలో ఫిర్యాదు, ఇచ్చిన ఫిర్యాదు మేరకు 20వ తేదీ కేసు నమోదు చేశానని, ఎంపీ అవినాష్ రెడ్డి జగన్మోహన్ రెడ్డి వైయస్ భాస్కర్ రెడ్డిల సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ పెట్టిన ఫ్లెక్సీలను తలల వరకు ఫ్లెక్సీ చింపారని ఆరోపణ చేసినఎస్సై తిమోతి దృష్టికి తీసుకువెళ్తే కెమెరాలు పనిచేయడం లేదంటూ నిర్లక్ష్యంగా సమాధానం చేశారని,పోలీస్ స్టేషన్ పక్కలోనే ఇలా జరగడం ఏమిటని ప్రశ్నించాడు. కలమల్ల నడిబొడ్డున ఫ్లెక్సీలు చింపివేసిన తమపై ఎవరైనా దాడి చేసిన తమకు రక్షణ ఉంటుందా,న్యాయం కోసం పోలీస్ స్టేషన్ వెళితే వారు ఏకపక్షంగా వ్యవహరించడంపై ఏమిటని ఆవేదనతో వెళ్ళవచ్చాడు. పై విషయమై సిఐ మహమ్మద్ రఫీ వివరణ త్వరగా, ఓబులేసు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లామని, నిజా నిజాలు వెలికి తెలిసి అధికారులకు వివరిస్తామని తెలిపారు.



## గంజాయి విక్రయించే ముఠా అరెస్ట్

### రూ.2.5 లక్షల విలువ చేసే 20 కిలోల గంజాయి



**మదనపల్లి క్రైమ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త.**
గంజాయి విక్రయిస్తున్న ముఠాను అరెస్టు చేసినట్లు డి.ఎస్.పి కొండయ్యనాయుడు తెలిపారు. డీఎస్పీ కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. మదనపల్లె గురుకుల పాఠశాల సమీపంలోని లక్ష్మీ నగర్‌లో నివాసమున్న వెంకటేశ్వర్లు భార్య భాగ్యమ్మ(31), ఆవుల అనిల్(27), ఆవుల శివమ్మ(25)లు ముఠాగా ఏర్పడి గంజాయి విక్రస్తున్నట్లు సమాచారం అందిందన్నారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాలతో తనతోపాటు రాయచోటి క్రైమ్ సీఐ చంద్రశేఖర్, మదనపల్లి రెండవ పట్టణ సీఐ రామచంద్ర, ఒకటవ పట్టణ సీఐ ఎరిసావల్లి, మదనపల్లి రూరల్ సర్కిల్ సీఐ సత్యనారాయణ, క్రైమ్ పార్టీ ఎస్ఐ రామకృష్ణారెడ్డి, క్రైమ్ సిబ్బంది మరియు ఐడి పార్టీ సిబ్బంది మూకుమ్మడిగా దాడులు జరిపి గురువారం మధ్యాహ్నం వైఎస్ ఆర్ కాలనీ సమీపంలోని మసీదు వద్ద అనుమానాస్పద స్థితిలో ఉన్న వీరి ముగ్గురిని అదుపులోకి తీసుకొని విచారణ చేయడం జరిగిందన్నారు. ఈ తనిఖీల్లో వారి బ్యాగుల్లో రూ. 2.5 లక్షల విలువచేసే 20 కిలోల గంజాయి లభించడంతో సీజ్ చేసి నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించమన్నారు. శనివారం అరెస్టు చేసినట్లు డిఎస్పీ తెలిపారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**రామసముద్రం పిబ్రవరి 22 ప్రభాతవార్త**
మండలంలో ఈవోఆర్‌డి పంచాయతీ కార్యదర్శులు సురేంద్ర బాబు, మునిస్వామినాయక్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం నుంచి పారిశుధ్య పనులు కార్మికులుచే నిర్వహించారు. ఈవో పి ఆర్ డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ రోగాలు రాకుండా ఉండాలంటే మురికి కాలువలు శుభ్రంగా ఉండాలని ఇంట్లో ఉన్న తొట్టెలలో నీటిని మార్చుతూ ఉండాలని నీళ్లు నిలువ ఉన్న చోట ఆయిల్ బాల్స్ వేసుకోవాలన్నారు. ఇంటంటా చెత్త సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించారు. ఈకార్యక్రమంలో ఈవోపి ఆర్ డి సుధాకర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు సురేంద్రబాబు, మునిస్వామినాయక్ కార్మికులు పాల్గొన్నారు.

## బిందు తుంపర్ల సేద్యంపై అవగాహన సదస్సు



**ముద్దనూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
మండల రైతుసేవా కేంద్రం ఆవరణలో శనివారం మండల ఉద్యాన, వ్యవసాయ సహాయకులకి బిందుసేద్య పరికరాల అమరిక, అభివృద్ధి పైన జిల్లా పథక సంచాలకులు వెంకటేశ్వర రెడ్డి, ఉద్యాన అధికారి మల్లేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం మరియు అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యాన పంటలతో పాటు ఇతర పంటలైన మొక్కజొన్న, సజ్జ, ప్రత్తి లాంటి వ్యవసాయ పంటలకి కూడా బిందు సేద్యం పరికరాలను అమర్చుకునేలా రైతులని సంసిద్ధం చేయాలనీ సిబ్బందికి సూచించారు. ఐదు ఎకరాల లోపు పొలం కలిగిన చిన్న సన్నకారు రైతులకి 90శాతం, ఐదు ఎకరాల పైబడి పొలం కలిగిన ఇతర రైతులకి 70 శాతం రాయితీ తో బిందు సేద్యం ప్రభుత్వ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మైక్రో ఇరిగేషన్ ఏరియా అధికారి యేసునాథ రెడ్డి, మైక్రో ఇరిగేషన్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఉద్యాన సహాయకులు, కంపెనీ ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలి



**కలికిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
కలికిరి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో సాల్ట్ 120 రోజుల సర్టిఫికెట్ శిక్షణ కార్యక్రమం వాల్మీకిపురం ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అరుంధతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలు సాల్ట్ 120 రోజుల సర్టిఫికెట్ శిక్షణ కార్యక్రమం విజయవంతం చేయాలన్నారు. ఈ శిక్షణలో 18, 19, 20 రోజులు మొదట (ఎఫ్ఎల్ఎన్) పునాది దశలో పిల్లలకు ఏ విధమైన సపోర్ట్ కావాలి దాని వలన పిల్లలలో అభివృద్ధి అనేది ఎంత అవసరమనే విషయాల గురించి శనివారం చర్చించడం జరిగింది. అలాగే స్థానికంగా లభించే వనరులు ఉపయోగించి కాఫ్ట్ తయారు చేయడం, వంటి కార్యక్రమాలు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీలు ముభారక్ బాషా, అజంతుల్లా, మల్లికార్జునరెడ్డి, అరుంధతి, రెడ్డి సర్దాజ్, మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధి లేని సమాజ స్థాపనే లక్ష్యం



**కలికిరి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
క్షయవ్యాధి లేని సమాజాన్ని నిర్మించడమే లక్ష్యమని కలికిరి మండలంలోని మేడికుర్తి పీహెచ్‌సీ వైద్యులు డా.చిన్న రెడ్డప్ప, హెల్త్ ఎడ్యుకేటర్ మహ్మద్ రఫీ, టీబీ పర్యవేక్షకులు నాగిరెడ్డి అన్నారు. జిల్లా వవైద్య ఆరోగ్య శాఖాధికారి వారి ఆదేశాల మేరకు శనివారం మండల కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో టీబీ వ్యాధిపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం టీబీ వ్యాధి మాసోత్సవాలలో భాగంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాలకు పైబడి దగ్గు ఉన్నా, దగ్గినప్పుడు గళ్ల పడడం గళ్లలో రక్తం పడడం, రోజూ సాయంత్రం జ్వరం రావడం, గస, ఆయాసం, నీరసం, ఆకలి లేకపోవుట, బరువు తగ్గడం, చాతిలో నొప్పి వంటి లక్షణాలు ఉంటే క్షయ వ్యాధి అయి ఉండవచ్చని అనుమానం ఉంటే సమీపంలో ఆరోగ్య సిబ్బందిని సంప్రదించి వ్యాధి నిర్ధారణ కొరకు గళ్ల పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయితే చికిత్స పూర్తిగా ఉచితమని ఆరు నెలలు మందులు డాట్స్ ద్వారా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డా.శ్రీనివాసులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో ప్రవేశానికి నోటిఫికేషన్

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ఈనెల 24 వ తేదీ నుండి 31వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ హేమంత్ కుమార్ తెలిపారు. ఓసి, బిసి దరఖాస్తుదారులు రూ 150 ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు రూ 75 పరీక్ష రుసుం చెల్లించాలన్నారు. వీరికి ఏప్రిల్ 20వ తేదీన తెలుగు, ఇంగ్లీష్ మీడియంలలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. పరీక్షల్లో ఓసి, బిసి అభ్యర్థులు 35 మార్కులు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 30 మార్కులు సాధించాలన్నారు. పరీక్షల్లో సాధించిన మార్కులు ఆధారంగా రిజర్వేషన్ ఆఫ్ రూల్ ప్రకారం ప్రవేశాలు ఉంటాయని ఇతర వివరాలు ప్రిన్సిపాల్‌తో పాటు ఎంఈఓ త్యాగరాజును సంప్రదించాలన్నారు.

## జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



నిరుద్యోగులకు సూచనలు ఇస్తున్న ప్రిన్సిపల్.

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత ప్రతి నెల రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడాప్, డిస్టిక్ ఎంప్లాయ్మెంట్ ఎక్స్ఛేంజ్ ఆధ్వర్యంలో జరిగే జాబ్‌మేళాలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని ఐటిఐ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం టిఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐలో జరిగిన జాబ్ మేళాలో 15 మంది నిరుద్యోగుల హాజరుకాగా అందులో ఎనిమిది మంది రెండు కంపెనీలకు చెందిన ప్రతినిధులు రూ 15000 నుండి రూ 23000 వరకు జీతంతో ఎంపిక చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనింగ్ ఆఫీసర్ నాగరాజు, కోఆర్డినేటర్ చౌదయ్య, ఐటిఐ సిబ్బంది నిరుద్యోగులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లె సిహెచ్సి గుండెకు కొండంత అండ


స్టెమి ప్రాజెక్ట్‌పై అవగాహన కల్పిస్తున్న యంవో తేజస్వి

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :**
సామాజిక ఆరోగ్య కేంద్రంలో మారుమూల గ్రామాలలోని నిరుపేదలకు గుండెకు సంబంధించిన వ్యాధులకు స్టెమి ప్రాజెక్టుతో సత్వర చికిత్స అందించడానికి కొండంత అండగా నిలిచినట్లు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తేజస్వి తెలిపారు. శనివారం ఆమె సిహెచ్సిలో గుండె పోటుకు సంబంధించి స్టెమి ప్రాజెక్టుపై రోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం మారుమూల ప్రాంతాలలోని సామాన్య రోగులు గుండె పోటుకు గురైతే సత్వర చికిత్సతో ఆదుకోవాలని లక్ష్యంతో ఈ స్టెమి ప్రాజెక్టు తీసుకొచ్చినట్టు చెప్పారు. గుండెపోటు వచ్చిన వ్యక్తిని గంటలోపే 108 అంబులెన్స్ లో సిహెచ్సికి తరలిస్తే వెంటనే రూ 45 వేల విలువైన టెన్ క్ట్లెప్లెస్ ఇంజక్షన్ తో ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. అనంతరం గుండె పోటుకు సంబంధించిన లక్షణాలు, నివారనోపాయాలపై డాక్టర్లు రీఛార్డ్, అమరసింహారాజులు రోగులకు కూలంకషంగా వివరించి మారుమూల ప్రాంతాలలోని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో హెడ్‌నర్స్ గ్లోరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకొన్న ఎస్సై



**సుండుపల్లి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో గత కొన్ని రోజులుగా మతిస్థిమితం లేని వ్యక్తి తిరుగుతుండేవాడు. మతిస్థిమితం లేని వ్యక్తి శుక్రవారం రాత్రి చనిపోగా సుండుపల్లి ఎస్సై ముత్యాల శ్రీనివాసులు మానవతా భావంతో దగ్గరుండి అంత్యక్రియలు జరిపించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రవీణ్ కుమార్, వంశీ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్య శిక్షణ ద్వారా స్టైఫండ్ సువర్ణ అవకాశం

**మైదుకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వ నైపుణ్య శిక్షణ ద్వారా స్టైఫండ్ పొందడానికి సువర్ణ అవకాశం. మెప్మా సంస్థ ఆశా సొసైటీ సహకారంతో 2024/25 విద్యా సంవత్సరంలో పట్టణాలలోని ఎస్‌హెచ్‌జి సభ్యులు, వారి కుటుంబ సభ్యులలో 2021 తర్వాత డిగ్రీ పూర్తయిన వారిని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ అందించే జాతీయ అప్రెంటిస్షిప్ శిక్షణ పథకం (ఎన్ఎటిఎస్) ద్వారా అప్రెంటిసిగా నమోదు చేసి వారికి అవసరమైన వృత్తి నైపుణ్యం మరియు జీవన నైపుణ్య శిక్షణలు అందించి. కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సర్టిఫికేట్‌తో పాటు సంవత్సరం పాటు ప్రతినెల స్టైఫండ్ 4500/ రూపాయలు అందించబడుతుంది. మీ దగ్గరలోని మెప్మా ఎస్ఎల్ఎఫ్ఆర్‌పి లేదా కమ్యూనిటీ ఆర్గనైజర్ ద్వారా మీ వివరాలను నమోదు చేసుకోవడానికి ఆఖరి తేదీ 28/02/2025. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని లేదా సెల్‌ఫోన్ 7901610336, 7901610338, ద్వారా సంప్రదించాలని మైదుకూరు మెప్మా సిటి వై.పుల్లయ్య తెలియజేశారు.

## రైతులకు పియం కిసాన్ నిధులు విడుదల

**ముద్దనూరు, ఫిబ్రవరి 22, ప్రభాత వార్త:**
స్థానిక పట్టణంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో శనివారం వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ 19 వ విడత పియం కిసాన్ నిధులను ప్రధానమంత్రి నరేంద్రమోడీ సోమవారం బీహార్ రాష్ట్రంలోని బాగల్పూర్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొని ఆయన చేతుల మీదుగా డిబిటి ద్వారా రైతుల ఖాతాల్లో 2000 రూపాయల డబ్బులను జమ చేస్తారని తెలిపారు. పియం కిసాన్ లబ్ధి పొందే రైతులు ఈకేవైసి కాకుండా పెండింగ్ ఉంటే అటువంటి రైతులు ఈకేవైసి చేయించుకోవాలి అన్నారు. అలాగే బ్యాంకు ఖాతాకు ఆధార్ కార్డ్ లింక్ కాకుంటే కూడా డబ్బులు పడవు కావున పెండింగ్ ఉన్న రైతులు బ్యాంకు ఖాతా కు ఆధార్ కార్డు లింకు చేసుకోవాలి అని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

## ముద్దనూరు పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన డిఎస్పి

**ముద్దనూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:**
అప్గ్రేడ్ పోలీస్‌స్టేషన్‌ను శనివారం జమ్మలమడుగు డీఎస్పీ వెంకటేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. డీఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పర్యవేక్షణపై ప్రత్యేకదృష్టి పెడతామన్నారు. అసాం ఘిక కార్యకలాపాలకు సబ్ డివిజన్లోని ప్రజలు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ సిబ్బందితో మీటింగ్ నిర్వహించి మండలంలోని మట్కా గ్యాంబ్లింగ్, బెల్ట్ షాపులు ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పెండింగ్ కేసుల మరియు ఇతర విషయాలపై ఫైలు తనిఖీ చేశారు. ప్రతి ఒక కేసును తప్పనిసరిగా ఆన్లైన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది మరియు మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.



# ఫార్మసీ రంగంలో పరిశోధనలతోనే ప్రతిభ వెలికి

**అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ చాన్సలర్ సాయిబాబారెడ్డి.. ముగిసిన రెండు రోజుల జాతీయ సెమినార్**



రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

ఫార్మసీరంగంలో పరిశోధనలు ప్రధానమని, పరిశోధనలతోనే విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభ బయటపడుతుందని అన్నమాచార్య ఫార్మసీ విశ్వవిద్యాలయం ఉప కులపతి సాయిబాబారెడ్డి పేర్కొన్నారు. అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో రెండు రోజులపాటు జరిగిన జాతీయ సెమినార్ కార్యక్రమం ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ సెమినార్లు ఏర్పాటు చేయడం విద్యార్థులకు వరమన్నారు. వివిధ ప్రాంతాల విద్యార్థులు రావడం,వారు సమర్పించే పత్రాలలో పరిశోధనలు ఉంటాయని అవి అవిష్కృతమైతే ఎంతో భవిష్యత్తు ఉంటుందన్నారు. స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో రెండు రోజుల జాతీయ సెమినార్ కార్యక్రమం వల్ల పరిశోధన పత్రాల సమర్పణ, అతిథి బోధనలు విద్యార్థులకు ఎంతో అవగాహన పొందారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. స్వర్ణలత తెలిపారు. ఈ రెండు రోజులు సదస్సులో గౌరవ అతిథిగా పాల్గొన్న డ్రగ్ ఇన్స్పెక్టర్ అన్నమయ్య జిల్లా ఎస్ జయరాముడు మాట్లాడుతూ ఈ సదస్సులో సైంటిఫిక్ సెషన్స్ అన్నీ కూడా ఆధునిక రంగ పరిశోధనకు దగ్గరగా ఉన్నాయని అభినందించారు. అతిథి బోధనల కార్యక్రమంలో వక్తలుగా డాక్టర్ వందనసింగ్, సీనియర్ సైంటిస్ట్ మెడికల్ ఇన్వేషన్ పరిశోధన విభాగం, డాక్టర్ వి రాజేష్, ప్రొఫెసర్ హెచ్ ఓడి, ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం, శ్రీ ఆది చించనా గిరి ఫార్మసీ కళాశాల, ఆది చించనాగిరి యూనివర్సిటీ, కర్ణాటక వారు ఆరోగ్య ఔషధ పరిశోధనలో నూతన విధానాలు అనే అంశంపై వివరించారు. డాక్టర్ జీవీ నరసింహా కుమార్, శాస్త్రవేత్త, డాక్టర్ అంజలి చటర్జీ రీజినల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతి, కలకత్తా, ఎథికల్ ప్రాక్టీసెస్ ఇన్ ట్రాన్స్లేషన్ రీసెర్చ్ అన్న అంశంపై వివరించారు. డాక్టర్ ఎస్ పుణ్య శంకర్ ప్రొఫెసర్ ఫార్మసీ ప్రాక్టీస్ విభాగం, జెఎస్ఎస్ ఫార్మసీ కళాశాల ఊటీ, డయాబెటిక్ రెటినోపతి చికిత్స విధానం, మందుల యొక్క ఉపయోగం, అలాగే హెర్బల్ మూలికల్లో ఔషధ నూతన తయారీ విధానం అనే అంశాలపై వివరించారు., డాక్టర్ ఎస్ సతీష్ అకాడమిక్ డీన్, విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల, నాణ్యత మైన ఔషధ తయారీ తోనే ఆధునికంగా కలిగే జబ్బులను పూర్తిగా నివారించవచ్చు అన్నారు.ఈ సదస్సులో పాత్ర ప్రదర్శనలో 7 విభాగాలలో ఓరల్ ప్రెజెంటేషన్లో మూడు బహుమతులు ఇవ్వగా అలాగే పోస్టర్ ప్రెజెంటేషన్లో 14 బహుమతులు ఇవ్వగా సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించిన వారికి వారి ప్రతిభను గుర్తింపుగా బహుమతులను అందజేశారు. కళాశాల వైస్ చైర్మన్ సి. ఎల్లారెడ్డి, అన్నమయ్య జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్ ఎస్ జయరాముడు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి స్వర్ణలత, విజేతలకు బహుమతులు అందజేశారు.

# అట్టడుగు వర్గాల వారికి గృహయోగం కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం

**జిల్లా అధికారి సాంబశివయ్య**

పీలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వము ఎన్ని లక్షల ఇండ్లు అయినా మంజూరు చేయడానికి ఆదేశాలు జారీ చేసినారు కాబట్టి జిల్లాలో అర్హత కలిగిన లబ్ధిదారులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు పక్కా ఇండ్లు నిర్మించాలని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన స్కీమ్ ప్రధాన్ మంత్రి ఆవాస్ యోజన. ఎన్టీఆర్ 20 లబ్ధిదారులు తమ దరఖాస్తు ఫారాలను సంబంధిత సచివాల్నయ లో (ఇంజనీరింగ్ అసిస్టెంట్ దగ్గర )కానీ మండల హౌసింగ్ ఏఈ ఆఫీసులో ఇచ్చి ఆన్లైన్లో నమోదు చేసుకోవలెను ఈ స్కీమ్ కింద పేదలు ఇల్లు నిర్మించుకునేందుకు కేంద్రం సాయం లేదా సబ్సిడీ ఇస్తుంది. దీనిని నేరుగా లబ్ధిదారునిఖాతాలో జమ చేయబడును.



హౌసింగ్ పీడీ సాంబశివయ్య



ఏపీఐఐసీ లేఔట్ నాలుగు

### ఈ స్కీమ్ వివరాలు

ముఖ్యంగా మురికివాడల్లో నివసించే వారికి, ఎస్సీ ఎస్టి వితంతు, మైనార్టీ వర్గాలు, దివ్యాంగులు సహా సమాజంలో వెనుకబడిన, అట్టుడుగు వర్గాల వారి కోసం ఈ పథకం ఉపయుక్తంగా ఉంటుంది. వీధి వ్యాపారులు, చేతి వృత్తుల వారు, అంగన్వాడీవర్కర్స్ వంటి వారికి కూడా ప్రాధాన్యం ఉంటుంది. ఇక ఇప్పటికే సొంత ఇల్లు ఉన్న వారికి స్కీమ్ వర్తించదు. మహిళలకు అధిక ప్రాధాన్యం ఉంటుందని చెప్పొచ్చు. వారే యజమానులుగా ఉంటే త్వరగా ఆమోదం లభిస్తుంది. దరఖాస్తు చేసుకునే వారికి కచ్చితంగా సొంత స్థలము కలిగి ఉండాలి,, లేదంటే రెండవ విడతలో స్థలం ఇచ్చి ఇల్లు మంజూరు చేయబడును భారత ప్రభుత్వం లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఏదైనా గృహ నిర్మాణ పథకం నుంచి ప్రయోజనం పొంది ఉండరాదు లబ్ధిదారుడు.. ఆర్థిక వెనుకబడిన వర్గానికి చెందినవారైతే (ఈడబ్ల్యూఎస్) వారి వార్షిక ఆదాయం రూ. 3 లక్షలు దాటకూడదు. ఈ స్కీంలో చేరేందుకు భార్యాభర్తల ఆధార్కార్డు, క్యాస్ట్ మరియు ఇన్కం సర్టిఫికెట్, వయసు, అడ్రస్ ప్రూఫ్, మొబైల్ నంబర్, బ్యాంక్ పాస్బుక్ ఉండాలి. ముందుగా పీఎం ఆవాస్ యోజన అధికారిక వెబ్సైట్లోకి వెళ్లాల్సి ఉంటుంది. లేదా సమీపంలోని సచివాలయం మరియు మీసేవ కేంద్రాల్లోకి లేదా కామన్ సర్వీస్ సెంటర్లోకి వెళ్లి అప్లై చేసుకోవచ్చు అని జిల్లా అధికారి సాంబ శివయ్య తెలిపారు.

పిఎంఎవై కేంద్రం స్కీమ్ పేదల సొంతింటి కల పూర్తి సహకారం అయ్యే విధంగా కేంద్రం ప్రభుత్వం వాటా రూ.1.5 లక్షల సాయం మరియు రాష్ట్ర ప్రభుత్వం వాటా రూ. 1.0 లక్ష ,లీబివిలినిబిళీ ద్వారా రూ. 0.3 లక్ష వెరసి రూ. 2.8 లక్షలు ఒక్కొక్క ఇంటికి, దీనికి అదనంగా షెడ్యూల్ కులాల వారికి రూ.50,000, షెడ్యూల్ తెగల వారికీ రూ 75,000 మరియు మగ్గం నేసే వారికి రూ. 50,000 రాష్ట్ర ప్రభుత్వం వాటాగా సబ్ ప్లాన్ నిధుల నుండి అందిస్తుంది.

# కెవికె ఎనిమిదవ శాస్త్రీయ సలహా సంఘం సమావేశం

మైదుకూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

మండలంలోని కృషి విజ్ఞాన కేంద్రం వనిపెంటలో ఎనిమిదవ శాస్త్రీయ సలహా సంఘం సమావేశంలో ముఖ్యఅతిథిగా డాక్టర్ షేక్ ఎన్. మీరా విచ్చేశారు. కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు మరియు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ షేక్ ఏన్ మీరా డైరెక్టర్ అటారి జోన్ హైదరాబాద్ కెవికె చేపట్టే కార్యక్రమాలను కొనియాడారు.ఉద్యాన పంటలు ఇక్కడ చాలా బాగున్నాయని వాటిలో డ్రోన్తో స్ప్రేయింగ్ చేయించాలని సలహా ఇచ్చారు. మైదుకూరులో ఐదు సంవత్సరాల కాలంలో ఏమి చేయాలి,ఎలా రైతులకు ఉపయోగ పడాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై ఇంకా కృషి చేయాలని, రైతుల రాబడి పెరగాలని, సేంద్రియ ఉత్పత్తులకు బ్రాండ్ రెడీ చేయాలని కోరారు,నర్సరీలు మరియు పశువులలో కొత్త రకాలను తీసుకురావాలని, కె వి కె లో ఈ సంవత్సరం ప్రైవేట్ ఇండస్ట్రియల్ లో మేడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.డాక్టర్ వీరయ్య ప్రిన్సిపాల్ సైంటిస్ట్ అండ్ హెడ్, కెవికె ఊటుకూరు (ఎన్ ఎ బి ఎ ఆర్ డి) ద్వారా కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. డాక్టర్ బి గోవిందరాజులు విస్తరణ సంచాలకులు డాక్టర్ వైయస్సార్ హెచ్ యు మాట్లాడుతూ కెవికె వారు చేపట్టే కార్యక్రమాలను రైతులకి తెలియజేసి రైతులను ఉద్దేశించి చీని, నిమ్మలో తీసుకోవలసిన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. పసుపు మరియు అరటిలో ఎఫ్పిఓలతో పాటు కలిసి పనిచేయాలని కోరారు.డాక్టర్ శివ రామకృష్ణ, బిఆర్ఎస్ పులివెందుల హెడ్ అరటిలో యాజమాన్య పద్ధతుల గురించి తెలియజేశారు. కెవికెతోపాటు మరిన్ని కార్యక్రమాలు చేయాలన్నారు. డాక్టర్ ఎం బాలకృష్ణ సీనియర్ శాస్త్రవేత్త మరియు అధిపతి కెవికె వనిపెంట వారు చేసే కార్యక్రమాలను రైతులకు మరియు డిపార్ట్మెంట్ వాళ్లకి తెలియజేశారు. డాక్టర్ షేక్ ఎన్ మీరా మరియు డాక్టర్ బి గోవిందరాజులు మరియు కెవికె హెడ్ ద్వారా ఎస్సీ రైతులకు పారలు, కొడవళ్ళు మరియు కోళ్లను రైతులకు అందించారు. ఆతరువాత కెవికె శాస్త్రవేత్తలు వారి పి పి టి లను వివరించారు. కెవికె వారు డాక్టర్ శ్రీ విద్యా రాణి శాస్త్రవేత్త విస్తరణ విభాగం, డాక్టర్ ఎస్ ఫిరోజ్ హుస్సేన్, శాస్త్రవేత్త ఉద్యాన విభాగం వారు రైతులను ఉద్దేశించి వారి కార్యక్రమాలను వివరించారు. శ్రీ ప్రవీణ్, డిపిఎం, ఏ పి ఎల్ ఎన్ ఎఫ్, కెవికె వారితో కలిసి ప్రకృతి సేద్యం పై దృష్టి సారించాలన్నారు. బీపీ ప్రతాప్ రెడ్డి అభ్యుదయ రైతు కె.వి.కె వారు పసుపు పంటలో యాజమాన్య పద్ధతులపై శిక్షణ కావాలని కోరారు. అంకయ్య ఊటుకూరు హెడ్ వారు సేంద్రీయ వ్యవసాయంపై కృషి చేయాలని కోరారు. సెరికల్చర్ నుండి మరియు పశు విభాగం నుండి తగు సూచనలు అందించారు. డాక్టర్ వై యోహాన్ శాస్త్రవేత్త హెచ్ ఆర్ ఎస్ అనంతరాజుపేట మరియు డాక్టర్ ఎల్ రంజిత్ కుమార్ శాస్త్రవేత్త సి ఆర్ ఎస్, తిరుపతి వారు బొప్పాయి మరియు చీని పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేశారు. అనంతరం డైరెక్టర్ కెవికె లోని అరటి పసుపు మామిడి దానిమ్మ పంటలను పరిశీలించి తగు సలహాలు అందించారు. రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఘనంగా ధ్వజప్రతిష్ఠ ప్రారంభం

చిట్వేలి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మైలపల్లి చెన్నకేశవస్వామి ఆలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమం శనివారం ఘనంగా ప్రారంభించారు. ఉదయం హోమము, పూజలు నిర్వహించి సాయంత్రం 5.30గంటలకు ప్రదోషకాల పూజలు చేశారు.అలాగేఆదివారం ఉదయం 11.15గంటలకు ధ్వజస్థంభ ప్రతిష్ఠ, సాయంత్రం వేదపారాయణం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం స్వామి వారికి అభిషేకం, 10గంటలకు కళ్యాణోత్సవం, సాయంత్రం 5.30 గంటల నుంచి స్వామివారి గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్తవడ్డే. శంకర్రెడ్డి తెలియజేశారు. భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.



ప్రదోషకాల పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు.



# స్కౌట్ పితామహుడు లార్డ్ బాడెన్ పావెల్ జయంతి

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త

స్కౌట్ పితామహుడు లార్డ్ బెడన్ పొగల్ జయంతి వేడుకలను శనివారం మదనపల్లిలో ఘనంగా నిర్వహించారు. మదనపల్లె స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు మదనపల్లి ఎంఈఓ ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనము నుంచే మెరుగైన సమాజం ఎలా అభివృద్ధి చేయాలో తెలుసుకోవాలి సూచించారు. ప్రతి స్కూల్లో కూడా స్కౌట్ యూనిట్ ప్రారంభించి పిల్లల్లో క్రమశిక్షణ భావాన్ని పెంపొందించాలని టీచర్లకు సూచించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే బసినికొండ దగ్గర ఉన్న కూరపత్తి చైతన్య బాలల స్రవంతి అనాధ ఆశ్రమంలో పిల్లలందరికీ దాదాపు 75 మంది పిల్లలకు అందరికీ కూడా పండ్లు పంచడం

# రోడ్డు నిబంధనలు తప్పకుండా పాటించాలి

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త :

వాహనదారులు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని పులివెందుల ట్రాఫిక్ సీఐ హాజీవల్లి అన్నారు. పులివెందుల లోని ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాలలో అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ అధ్యక్షతన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ డి. హాజి వలి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, గాయాలను తగ్గించడం, రోడ్డు ప్రమాదాలు నివారణ కోసం తగు సూచనలు ఇచ్చారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్. మాధవ మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా స్టూడెంట్ ఆక్టివిటీ అధికారి డాక్టర్ నివేదిత రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చదివి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ కీర్తి రెడ్డి, డాక్టర్. జయమ్మ, డాక్టర్ రాజేష్, ఎన్.వి. సుబ్బారెడ్డి, విద్యార్థులు, పాల్గొన్నారు.



# రీ సర్వేతో భూ సమస్యలకు పరిష్కారం



లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

ప్రభుత్వం చేపడుతున్న రీసర్వేతో భూ సమస్యలు తొలగి భూ యజమానులకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. మండలంలోని దీన్నె పాడు గ్రామంలో నిర్వహిస్తున్న రీ సర్వే ప్రక్రియను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రైవేటు భూములతో పాటు గ్రామ సరిహద్దులు, నీటి వనరులు గల భూములు పోరంబోకు భూములను కొలతలు వేసి ఖచ్చితమైన సరిహద్దులను ఏర్పాటు చేస్తారన్నారు. తద్వారా రైతులకు, భూ యజమానులకు శాశ్వత మేలు జరుగుతుందన్నారు. రైతుల సమక్షంలోనే భూమి కొలతలు కొలిచి హద్దులు నిర్ణయిస్తారన్నారు. సర్వే బృందం భూ యజమానులతో పాటు చుట్టుపక్కల భూమి యజమానులకు నోటీసులు జారీ చేస్తున్నదీ, లేనిదీ రైతులను అడిగి ఆరాతీశారు. రీ సర్వేలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని రైతులకు అడగ్గా సర్వే సక్రమంగా జరుగుతుందని రైతులు సమాధానం చెప్పడంతో ఆర్డీవో సంతృప్తి వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు జరిగిన రీ సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ భూముల పరిరక్షణ అందరి బాధ్యత అని ఆక్రమణలకు గురికాకుండా కఠినంగా వ్యవహరించాలని రెవెన్యూ అధికారులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో రీ సర్వే డిటి హరి ప్రసాద్, డిప్యూటీ తశీల్దార్ రెడ్డెన్న,మండల సర్వేయర్ మదన్మోహన్ రెడ్డి, సాంబ శివరెడ్డి, వీఆర్ఏ షేక్ ఇమ్రాన్ భాష రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న కండక్టర్

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 22 , ప్రభాతవార్త,



ఓ మహిళ బస్సులో బంగారు వస్తువులు కలిగిన పర్సు పోగొట్టు కోగా దానిని కండక్టర్ గమనించి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఘటన బద్వేలులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శనివారం బద్వేలు డిపోలోని బస్సు కడప నుంచి బద్వేల్ కు వెళుతుండగా ఒక మహిలా ప్యాసింజర్ స్టేజి వద్ద దిగిపోయినది. అయితే ఆమె బస్సులో పర్సు మర్చి పోయిన విషయం ఇంటికి వెళ్ళిన తర్వాత గమనించి బద్వేల్లో ఉన్న తన కుమారుడుకి ఫోన్ చేసి విషయం చెప్పగా అతను బద్వేలు బస్టాండుకు చేరుకొని బస్సు వద్ద విచారించగా కండక్టర్ కె.వి.రమణ ఆ పర్సు తన వద్దనే ఉన్నదని దానిని సంబంధిత సెక్షన్లో హ్యాండవర్ చేసినట్లు తెలియజేశాడు. కాగా పోయినది తన తల్లి పర్సు అని తెలపడంతో సదరు విషయాన్ని కండక్టర్ డిఎం దృష్టికి తీసుకోపోగా సదరు వ్యక్తి వద్ద నుంచి ఆధార్, ఫోన్, బస్ టికెట్ తీసుకుని, హెడ్ కానిస్టేబుల్ సమక్షంలో స్టేట్మెంట్ తీసుకొని పోగొట్టుకున్న పర్సును కండక్టర్ చేతుల మీదుగా వారికి అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా కండక్టర్ కె.వి రమణను డిపో మేనేజర్, నిరంజన్ తోటి ఉద్యోగులు అభినందించారు.

# తల్లి తండ్రి చేతులలోనే పిల్లల ఉజ్వల భవిష్యత్తు



ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల చేతులలోనే ఉందని టూ టౌన్ సీఐ యుగంధర్ పేర్కొన్నారు. శనివారం స్థానిక శ్రీనివాసనగర్ లోని మున్సిపల్ ఉర్దూ ప్రైమరీ స్కూల్, తెలుగు మున్సిపల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవాన్ని 14వ వార్డు కౌన్సిలర్ జిలానీబాష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న టూ టౌన్ సిఐ యుగంధర్ మాట్లాడుతూ ప్రవేట్ స్కూల్స్ వారు వార్షికోత్సవం నిర్వహించడం సాధారణమని, కానీ జిలానీబాష ముందుకు వచ్చి ఈ కార్యక్రమం నిర్వహించడం ఆనందకరమన్నారు. శ్రీనివాస నగర్కు వున్న చెడ్డ పేరు తొలగించేందుకు జిలానీబాష కృషి మరువలేనిదన్నారు. పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వాల్సిన ఆస్తి చదువే అని, కుటుంబంలో ఒకరు విద్యావంతులైతే ఆ కుటుంబం స్థితిగతులు మారతాయని తెలిపారు. అనంతరం ఎంఈఓ 2 సావిత్రమ్మ మాట్లాడుతూ ఒక కౌన్సిలర్ రాజకీయాలకు అతీతంగా ఇటువంటి కార్యక్రమం నిర్వహించడం ఆనందకరమన్నారు. అనంతరం నటుడు దావూద్ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమంలో తాను పాల్గొనడం ఆనందకరమన్నారు. ఇలాంటి కార్యక్రమాలలో చిన్నారుల ప్రతిభ వెలుగు లోకి వస్తుందని తెలిపారు. విద్యార్థినుల పట్ల ఏ ఉపాధ్యాయులైనా అసభ్యంగా ప్రవర్తిస్తే ప్రధానోపాధ్యాయులకు, తల్లిదండ్రులకు తెలిపాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో 9వ వార్డ్ కౌన్సిలర్ మన్నె సత్యం, ప్రధానోపాధ్యాయులు ఇమాం హుస్సేన్, జాకీర్హుస్సేన్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# రాష్ట్ర డిజిపిని కలిసిన ఎస్సీ మానిటరింగ్ కమిటీ సభ్యులు

పీలేరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త ;



బిజెపిని కలిసిన మానిటరింగ్ కమిటీ సభ్యులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యతలు చేపట్టిన హరీష్ కుమార్ గుప్తాను అన్నమయ్య జిల్లా విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, సత్యాల రామకృష్ణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వారు డీజీపీని మంగళగిరిలోని ఆయన ఛాంబరులో మర్యాదపూర్వకంగా కలిసినట్లు చెప్పారు. అలాగే డీజీపీ దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్లామని అన్నారు. ప్రధానంగా అన్నమయ్య జిల్లా పరిధిలో పెండింగులో ఉన్న ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణను వేగవంతం చేసేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని కోరారు. అలాగే అట్రాసిటీ కేసుల్లోని బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని అన్నారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల విచారణకు గతంలోలాగా జిల్లాలో ప్రత్యేక ఎస్సీ, ఎస్టీ సెల్ ఏర్పాటుకు కృషి చేయాలని వారు డిజిపిని కోరమన్నారు.

# ప్రత్యామ్నాయ చర్యలు

బద్వేల్ అర్బన్, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త

పట్టణంలోని బస్ డిపో వెనక మురుగు నీరు నిలబడి పాలూరు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు దీనిని గమనించిన మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆర్టీసీ డిపో మేనేజర్ నిరంజన్ సహకారంతో ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ బస్ డిపో వెనక మురుగునీరు పారుదలకు అవకాశం లేక మురుగునీరు ఇక్కడ నిలబడుతుందన్నారు. మురుగు నీరు పారేందుకు తక్షణమే ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. వీలయినంత త్వరగా శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. అలాగే పట్టణ పరిశుభ్రతకు ప్రతిఒక్కరూ తోడ్పడవలసినది గా విజ్ఞప్తి చేయడమైనదని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ పి.మహేష్ మరియు ప్రజారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



# అత్తిరాల శ్రీ త్రేతేశ్వర స్వామి ఉత్సవ కమిటీ ఏర్పాటు

**ఎట్టకేలకు తాత్కాలిక కమిటీ ఏర్పాటు**

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త )



దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న అత్తిరాల శ్రీ కామాక్షి సమేత శ్రీ త్రేతేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి సందర్భంగా జరిగే బ్రహ్మోత్సవాల నిర్వహణకు ఎట్టకేలకులకు కమిటీని నియమిస్తూ దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ రామచంద్రమోహన్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్సవ కమిటీలో చవన శివ, కె.నరసింహులు, ఏ.మారయ్య, కె.శ్రీలత, కె.పద్మనాభ శాస్త్రి, కె.వినోద్ కుమార్, రమణమ్మ, కె.రమాదేవి, ఏ. రేణుకలను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఉమ్మడి కడప జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న అత్తిరాల పరశురాముని మాతృహత్యా పాతకాన్ని రూపుమాపిన క్షేత్రంగా ప్రసిద్ధికి ఎక్కింది. ఇక్కడి బాహుదానదిలో స్నానమాచరించిన వెంటనే రాముని మాతృహత్య దోషము తొలగిపోయినట్లు పురాణ ఇతిహాసము. శివరాత్రి ముందు రోజు నుంచే అత్తిరాలకు భక్తులు పెద్ద ఎత్తున చేరుకుంటారు. ఇందుకు సమయం మూడు రోజులు మాత్రమే ఉండటంతో రాత్రింబవళ్ళు ఏర్పాట్ల పనులు చేపడితే కానీ భక్తులు అసౌకర్యం లేకుండా స్వామి వారిని దర్శించుకోగలరు. కమిటీ ప్రతినిధులకు సమయం తక్కువగా ఉండడంతో బ్రహ్మోత్సవాలు ఏర్పాట్లు చేసేందుకు, అక్షరాలకు వచ్చే లక్షలాది భక్తులకు ఏర్పాట్లు చేసేందుకు కమిటీ ప్రకటన ఏర్పడిన వెంటనే కమిటీ ప్రతినిధులు పనులు మొదలెట్టారు. అత్తిరాలలో శ్రీ త్రేతేశ్వర స్వామి ఉత్సవాలకు ఈరోజు ఉదయం శాస్త్రోత్సకంగా పురోహితులు, ఉభయదారులు అంకురార్పణ చేపట్టారు. సాధారణంగా తాత్కాలిక కమిటీ ఉత్సవాల అంకురార్పణకు కనీసం వారం రోజుల ముందే ఏర్పాటు అయ్యేది. అయితే ఈ ఏడాది కమిటీ ఆలస్యంగా వేశారు. అత్తిరాల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో స్వామి వారి కళ్యాణము, రథోత్సవము, లింగోద్భవము ప్రధానమైనవి. ఈ బ్రహ్మోత్సవాలకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు రాజంపేట నుండి ప్రతి 15 నిమిషాలకు నడిపేలా ఏర్పాటు చేస్తున్నది. అలాగే దాతలు అత్తిరాలలో అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తుల సౌకర్యార్థం భారీగా చేస్తున్నారు. ఈ బ్రహ్మోత్సవాలకు లక్షలాది భక్తులు హాజరవుతారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వివిధ రకాల వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో వివిధ రకాల దుకాణాలు ఏర్పాటు చేస్తున్నారు. భక్తులను అత్యవసర పరిస్థితులు ఆదుకునేందుకు వీలుగా ఆరోగ్యశాఖ కూడా అన్ని రకాల వస్తువులతో ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేస్తున్నది. రెవెన్యూ, పోలీస్ తదితర శాఖలు ఇక్కడి బహుదానదిలో భక్తులు ఎలాంటి ప్రమాదానికి గురికాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఇప్పటికే గట్టి బందోబస్తు ఏర్పాటుపై దృష్టి పెట్టింది.

# నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

**ఆదిత్య కళాశాల డైరెక్టర్ రామలింగారెడ్డి**



జ్యోతి ప్రజ్వళన చేస్తున్న దృశ్యం

మదనపల్లె, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

పరిశ్రమలకు సంబంధించిన జ్ఞానం, నైపుణ్యాలతో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం ఆర్చివింగ్ సొల్యూషన్స్పై గెస్టు లెక్చరర్ నిర్వహించారు. డిపార్ట్మెంటు ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆదిత్య కాలేజ్ఆఫ్ ఇంజనీరింగ్, ఇన్స్టూటషన్స్ ఇన్నోవేషన్స్ కౌన్సిల్ (ఐఐసి) సహకారంతో ఆర్చివింగ్ ప్రాబ్లమ్స్, సొల్యూషన్ ఫిట్స్ అండ్ ప్రాడెక్టు మార్కెట్ ఫిట్స్ అనే అంశంపై సిఎస్ఈ, సిఎస్ఈ ఎ1, బ్రాంచ్ ద్వితీయ విద్యార్థుల కోసం ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్చివింగ్ సొల్యూషన్ విజయవంతానికి తగిన ఉత్పత్తి మార్కెట్ సాధించడం పట్ల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల్లో ఇన్నోవేషన్, ఎంటర్ప్రెన్యూరీ షిప్ను ప్రోత్సహించడంతో ఐఐసి పాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్బాబు, హెచ్ఓడిలు రోహిణి, సాయి వేణుప్రతాప్, ఆర్.మహమ్మద్షఫి, లక్ష్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుంచి భూమిని కాపాడండి

**జాతీయ రహదారిపై బాధితులు రాస్తారోకో**

కురబలకోట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త :

భూ కబ్జాదారుల నుంచి తమ భూమిని కాపాడండి అంటూ బాధితులు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో చేపట్టారు. మండలంలోని అంగళ్ళు పంచాయితీ మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో సర్వేనెంబర్ 220/4లో 5ఎకరాల భూమిలో గతంలో ప్లాట్లు వేసి విక్రయించారు. ఈ నేపథ్యంలో తిరుపతి, మదనపల్లె, కురబలకోట, తంబళ్లపల్లె ప్రాంతాలకు చెందిన భాదితులు ప్లాట్లును కొనుగోలు చేశారు. అయితే కొందరు భూమిని కబ్జాచేసేందుకు యత్నించారన్నారు. గత వైసిపి పాలనలో తుమ్మచెట్లపల్లె, పులివెందులకు చెందిన కొందరు అనుచరవర్గంతో కలసి దౌర్జన్యంగా కబ్జాకు పాల్పడ్డారన్నారు. ఇళ్ళ నిర్మాణాలను కూడా అడ్డుకొని ప్రహరీగోడ ఏర్పాటు చేశారు. దీంతో కొనుగోలు దారులు ప్లాట్లలోకి వెళ్ళేందుకు ఇబ్బందికరంగా ఉండడంతో న్యాయం చేయాలని అధికారులకు వినతిపత్రం అందజేశారు. శనివారం బాధితులు ఆగ్రహానికి గురై స్థలం ఎదుట ధర్నా రాస్తారోకో చేపట్టారు. ప్రహరీగోడలు తొలగించడం జరిగింది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ కబ్జాదారులపై చట్టరిత్యా చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని కోరారు. ముదివేడు పోలీసులు రంగం ప్రవేశం చేసి వారిని శాంతిపచేశారు.



ధర్నా చేస్తున్న దృశ్యం


